సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం, 04 జూన్ 2025

సంపుటి: 16 | సంచిక: 156
పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

WWW.SAKSHYAM.COM



## పార్లమెంట్, అసెంబ్లీ చట్టం చేస్తే కోర్టు ధిక్కరణగా పరిగణించలేం

### స్పష్టం చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,జూన్ 3(సాక్ష్యం): పార్లమెంట్, శాసనసభలు చేసే ఏ చట్టాన్ని కోర్టు ధిక్కరణగా పరిగణించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2012లో దాఖలైన ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ నందిని సుందర్ పిటిషన్‌ను

మిగతా 2 లో..



## లష్కరే ముసుగుకు చైనా రక్షణ

### చైనా అండతోనే టీఆర్ఎఫ్ పేరు తప్పింపు
### అఖిలపక్ష దౌత్య బృందం సభ్యుడు శశిథరూర్

న్యూఢిల్లీ,జూన్ 3(సాక్ష్యం): జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి వెనుక ఉన్న లష్కరే తొయిబా ముసుగు సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ను చైనా కాపాడుతోందని అఖిలపక్ష దౌత్య బృందం

మిగతా 2 లో..

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

## రైతులను దగా చేసిన ధరణి పోర్టల్

### అత్యంత పారదర్శకంగా భూభారతి : కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి



ఖమ్మం,జూన్3(సాక్ష్యం): రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా

మిగతా 2 లో..



# ఆర్‌సీబీదే టైటిల్

- 18 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెర
- ఐపీఎల్ 2025 సీజన్ విజేతగా ఆర్‌సీబీ
- తొలి ఐపీఎల్ టైటిల్‌ను అందుకున్న రాయల్స్
- ఫైనల్లో సమష్టిగా రాణించిన జట్టు
- పంజాబ్ పై 6 పరుగుల తేడాతో గెలుపు
- విజయంతో కన్నీటి పర్యంతమైన కోహ్లీ

క్రీడా పేజీలో..

# 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

### వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు

### వర్షాకాల సన్నద్ధతపై సీఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్,జూన 3(సాక్ష్యం): అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు

మిగతా 2 లో..

## వరంగల్‌లో కరోనా కలకలం

వరంగల్, జూన్ 3(సాక్ష్యం): వరంగల్ జిల్లాలో కరోనా కలకలం సృష్టిస్తోంది. వరంగల్‌లో ఓ ప్రైవేటు– ఆస్పత్రిలో ఆరుగురుకి కరోనా పాజిటివ్ వచ్చినట్లు– తెలుస్తోంది. తీవ్రమైన దగ్గు, జ్వరం,

మిగతా 2 లో..

# భూములకు భూధార్ కార్డు

- ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్
- భూధార్ నంబర్ కొట్టగానే అన్నివివరాలు వెల్లడి
- సర్వేయర్లను నియమించి భూముల సర్వే
- గత పదేళ్లపాటు రైతులు నాని ఇబ్బందులుపడ్డారు
- ఎర్రుపాలెం రెవెన్యూ సదస్సులో మంత్రి తుమ్మల
- తెలంగాణ నేతన్నకు భరోసా పథకం
- రూ. 48.00 కోట్లు కేటాయింపు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



ఖమ్మం,జూన్3(సాక్ష్యం): మనుషులకు ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్ తీసుకువస్తాం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తీసుకొచ్చామని అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం సదస్సుకు మంత్రులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల సదస్సులో మాట్లాడుతూ.. కంప్యూటర్ లో భూధార్ నంబర్ కొట్టగానే అన్నివివరాలు వస్తాయని, లైసెన్స్ డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని చెప్పారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని, రెవెన్యూ అధికారులు గ్రామాల్లోనే రైతుల సమస్యలను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. భూమి సమస్యలకు పరిష్కారాలు లభించక పదేళ్లపాటు రైతులు ఇబ్బంది పడ్డారని తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న రైతుబంధు రూ. 7600 కోట్లు– చెల్లించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

మిగతా 2 లో..

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

- దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,జూన్ 3(సాక్ష్యం): గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి

మిగతా 3 లో..

# అండగా బీఆర్ఎస్

## అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

- వారికి బీఆర్ఎస్ అండగా నిలుస్తుంది
- అవసరమైన పక్షంలో న్యాయసహాయం కూడా అందిస్తాం
- అమెరికా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే
- మంచి మార్కు కోసం విద్యార్థులు కృషి చేయాలి
- డాలస్ పర్యటనలో విద్యార్థులతో కేటీఆర్

హైదరాబాద్,జూన్3(సాక్ష్యం): అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం

మిగతా 3 లో..



## కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

### నిరసనగా నేడు జాగృతి మహాధర్నా

హైదరాబాద్,జూన్ 3(సాక్ష్యం): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. జూన్ 4న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహాధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి

మిగతా 2 లో..



## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

### పలు కీలక అంశలపై చర్చించే అవకాశం

హైదరాబాద్,జూన్ 3(సాక్ష్యం): తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో

మిగతా 3 లో..

# సంపాదకీయం

## వృధానీటి వినియోగం చేపట్టాల్సిందే !

అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి మాత్రమే అని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జలవనరులు దోహదపడతాయి. వృధాగా పోతున్న నీటిని వాడుకోవాల్సిందే. బీళ్లకుమళ్లించాల్సిందే. అందుకు నదుల అనుసంధానం ముఖ్యం. ఎక్కడో ఒకచోట దీనికి అడుగు పడాలి. గోదావరి నదీ జలాలతో తెలుగు రాష్ట్రాలను సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చు. అయితే ఇప్పటి వరకు కట్టిన ప్రాజెక్టులు ఏవీ గోదావరి జలాల వినియోగంలో పెద్దగా ఉపయోగపడడం లేదు. కాళేశ్వరం కేవలం ఎత్తిపోతలుకావడంతో దానివల్ల నీటిని నిల్వ చేయలేము. కేవలం పోలవరం మాత్రమే నీటిని నిల్వ చేయగలదు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం హడావిడి చేసింది. రూ.33 వేల కోట్లతో చేయవలసిన పునరావాస పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. నూతన ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వివరించి, పునరావాసంతో సహా ప్రాజెక్టును పూర్తి చేయాలి. గోదావరి నదీ జలాలను కృష్ణానదికి తరలింపుపై నిపుణులతో, అఖిలపక్షాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు చేయాలి. బనకచర్లపై అనుమానాలు తొలగించాలి. కేంద్రానికి నివేదిక సమర్పించిన ఎపి ప్రభుత్వం తెలంగాణతో కూడా చర్చించి అనుమానాలు నివృత్తిచేసుకోవాలి. నీటిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు చర్చించాలి. ఇకపోతే ఉత్తరాంధ్రాలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుల ను పూర్తి చేయాలి. ప్రకాశం జిల్లాకు ప్రాణప్రదమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. కానీ ఆ దిశగా కార్యాచరణ సాగలేదు. 1956లో ఏర్పడిన ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధిని హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతం చేశారు. ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, ఐ.టి పరిశ్రమలు, కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాదు లోనే అభివృద్ధి చేశారు. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని అమరావతి పేరుతో కేంద్రీకరణకు పూనుకున్నది. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూసమీకరణ, నవ నగరాల నిర్మాణ ఆలోచనలు, సింగ్‌పూర్ కంపెనీలతో స్టార్టప్ ఒప్పందం, స్విస్ ఛాలెంజ్ పద్ధతి, ప్రైవేటు సంస్థలకు భూముల కేటాయింపు మొదలైన చర్యలన్నీ చేపట్టింది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంపేర్కొన్నది. ఇతర జిల్లాలలో కూడా అనేక ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం, పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతం, కృష్ణా జిల్లాలో ఎ. కొండూరు, గంపల గూడెం వంటి ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. విభజన చట్టంలో చెప్పిన విధంగా కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం/ రామాయపట్నం ఓడరేవు ప్రభుత్వ రంగంలో నిర్మాణం జరగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. నీటి వనరుల ఆధారంగా వ్యవసాయం, వెనుకబాటు తనం ఆధారంగా పరిశ్రమలు స్థాపించి నప్పుడే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. అందుకు చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకోవాలి. ఇకపోతే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత మళ్లీ రాజధాని అమరావతికి ప్రాణప్రతిష్ట జరగడంతో పాటు..టెండర్లు ఖరారు కావడంతో పనులు వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. రాజధాని అన్నది రాష్ట్రానికి, దేశానికి వెన్నముక లాంటిది. అదే లేకుంటే ఏం జరిగిందో గత ఐదేళ్ల జగన్ పాలనలో చూశాం. రాజధాని నిర్మిణం పూర్తయివుంటే ఆర్థిక లావాదేవీలు సాగుతాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగు తాయి. ఇవేవీ పట్టని జగన్ ఐదేళ్ల పాటు రాజధాని పేరుతో డ్రామాలు ఆడారు. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటింది.రెండు రాష్ట్రాల్లో పనితీరులో భేదం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి రాజధానికి కాలం చెల్లడంతో ఎపికి అమరావతిని చంద్రబాబు ప్రతిపాదించారు.ఆయన ఏది చూసినా ముందుచూపుతో చేస్తారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేస్తారు. అందుకు హైదరాబాద్‌లో ఐటి విస్తరణకు వేసిన పునాది చూడవచ్చు. ఇవాళ హైదరాబాద్ ఇంతగా అభివృద్ధిలో దూసుకుపోవడానికి చంద్రబాబు వేసిన తొలి అడుగే అని చెప్పక తప్పదు. ఐదేళ్ల జగన్ పాలనలో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయింది. ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలో కొన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కళ్లకు కట్టాయి. ఉమ్మడి హైదరాబాద్‌లో పదేళ్లు ఉండే వీలున్నా..అమరావతి కోసం ఆనాటి సిఎం చంద్రబాబు మకాం మార్చారు. అమరావతి కోసం నానా కష్టాలు పడ్డారు. అద్భుత నగరంగా.. హైదరాబాద్‌ను తలదన్నేలా నిర్మించాలన్న సంకల్పాన్ని ప్రకటించారు. కానీ ఆయన కలలు కల్లలు అయ్యాయి. అధికారం కోల్పోవడంతో అమరావతని కాలదన్నారు. హైదరాబాద్ లో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మరో విశ్వనగరం నిర్మించాలన్న చంద్రబాబు కలలు సాకారం కాలేదు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో రానున్నమూడేళ్ల కాలంలో అమరావతి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. అమరావతితో పాటు, పోలవరం పూర్తి చేస్తే ఎపికి మహర్దశ పట్టనుంది. ఇదే సందర్భంలో గత జగన్ ప్రభుత్వంలో కాకుండా..అభివృద్ధి పేరుతో డబ్బుల పందేరానికి ఇక చెల్లుచీటి పలకాలి. లేకుంటే ఖజానా గుల్ల కాగలదు. ఎపిలో దశాబ్ద కాలంగా రాజధాని లేకుండా నెట్టుకు వచ్చారు.. రాజధాని ఏదంటే చెప్పలేని దైన్యంలో ప్రజలు ఉన్నారు. అమరావతి ఆగిపోయింది. పోలవరం నిలిచి పోయింది. భోగాపురం వరుసగా శంకుస్థాపనలకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో మళ్లీ అన్నీ పనులు వేగంగా పుంజుకుంటున్నాయి. రానున్న ఐదేళ్లలో ఎపి రూపురేఖలు మారుతాయనడంల సందేహం లేదు. మచిలీపట్టణం తదితర పోర్టులకు కూడా ఇప్పుడే అడుగులు పడ్డాయి. పదేళ్లలో ఎక్కడా గుర్తించదగ్గ అభివృద్ధి కానరాలేదు. ఓ రకంగా తెలంగాణతో పోలిస్తే అన్నింటా వెనకబాటే కనిపిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తాయి. అందుకే ప్రజలు తిరిగి తెలుగుదేశం కూటమికి అధికారం కట్టబెట్టారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ అందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్ కూడా అభివృద్ధిపై స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగుతున్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా చేపట్టిన అమరావతిలో అసలు నిర్మాణాలు జరగలేదని, డబ్బు వృధా చేశారని అన్న వాదనలను తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ముమ్మరం చేసింది. అలాగే విశాఖకు రాజధాని తరలింపు ప్రక్రియను ముమ్మరం చేసింది. మూడు రాజధానులంటూ కనీసం ఒక్క రాజధానిని కూడా ప్రకటించలేక పోయారు. దీనికితోడు రైతులు ఆందోళనలు కొనసాగుతున్నా పట్టించుకోలేదు. భూములిచ్చిన రైతులు మోసపోయారు. ఆ భూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వడంతో ఇప్పుడు రైతులు పరిస్థితి కక్కలేక మింగలేక అన్న చందంగా మారింది. తమ భూములను తమకిమ్మని అడిగే ధైర్యం కూడా లేకుండా పోయింది. నవ్యాంధ్ర మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికైన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతుల నుండి వేలఎకరాలు సమీకరించారు. నిర్మాణాలు చేపట్టినా, పూర్తి చేయడంలో తీవ్ర అలసత్వం చూపించారు. దీంతో ఎక్కడి వక్కడే ఆగిపోయాయి. ఈలోపు జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. అమరావతిని పక్కన పడేశారు. కేవలం డైరెక్ట్ మనీ ట్రాన్స్‌ఫర్ అన్నదే అబివృద్ధి అన్నచందంగా సాగింది.

## వరంగల్‌లో కరోనా కలకలం

మొదటిపేజీ తరువాయి..

జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగడంతో కరోనా నిర్ధారణ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చినట్లు- తెలుస్తోంది. దీంతో వరంగల్ ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని నెటిజన్లు కోరుతున్నారు. వరంగల్‌ను కం-టైన్‌మెంట్ జోన్ ప్రకటిస్తే బాగుంటుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.



# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

మొదటిపేజీ తరువాయి..

భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు.



భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళుతున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. భూ సమస్యలన్నింటికీ భూ భారతి శాశ్వత పరిష్కారమని అన్నారు. అసాధ్యమైన వ్యవస్థలను సరిదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలకుల హాయాంలో ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.



# 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

మొదటిపేజీ తరువాయి..

ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉ ండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉ న్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉ న్నతాధికారులు పాల్గొన్నారు.

# భూములకు భూధార్ కార్డు



మొదటిపేజీ తరువాయి..

పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ ఇచ్చే స్థితిలో కూడా లేని పరిస్థితి నుంచి, ఇప్పుడు రైతులకు అన్ని వనరులు అందిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదని, అధికారులను అక్కడికే వెళ్లొద్దని ఆదేశించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నష్టపోయిన రైతులకు నేరుగా పరిహారాలు అందించామని చెప్పారు. వ్యవసాయ యాంత్రికీకరణ, పంటల భీమా, డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలకు రాష్ట్ర వాటా విడుదల చేయకుండా కేంద్రం 2,500 కోట్లు- ఆపేయడాన్ని విమర్శించారు. గతంలో రుణమాఫీ కూడా పూర్తిగా అమలు కాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు విడతలుగా 2014లో ప్రకటించి 2018లో సగం మందికే చెల్లించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం రూ. 40,683 కోట్ల వ్యయం చేసి, మద్దతు ధరలు కల్పించిందన్నారు. సన్న రకాలకు ఎకరాకు రూ. 500 బోనస్ ప్రకటించి, పీడీఎస్ ద్వారా పంపిణీ ద్వారా పేద రైతులకు మేలు చేసినట్లు వివరించారు. కందులు, సోయాబీన్, జొన్న వంటి పంటల దిగుబడుల పరిమితిని పెంచి ప్రభుత్వమే కొనుగోలు చేసిందని తెలిపారు. రైతు భీమా కొనసాగిస్తూ, 2023 కంటే ఎక్కువ మంది రైతులను భీమా పరిధిలోకి తీసుకురాగలిగామని చెప్పారు. రైతుల ప్రీమియంలను కూడా ప్రభుత్వం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మట్టి పరీక్షలు, శిక్షణ కార్యక్రమాలు, డ్రిప్ పరికరాల పంపిణీ వంటి అన్ని పథకాలు పునరుద్ధరించామన్నారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి రైతు పేరుతో విషప్రచారం చేస్తున్నారని, ఇది ప్రజలు నమ్మే స్థితిలో లేదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. గత పదేళ్లలో రైతు సంక్షేమానికి తిలోదకాలు ఇచ్చిన వారే ఇప్పుడు ప్రభుత్వాన్ని నిందించడం సిగ్గుచేటన్నారు. ఇది పవిత్ర మైన కార్యక్రమమని, ఇది శు భసూచకమని, ఇదొక విప్లవాత్మకమైన కార్యక్రమమని అన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకే భూ భారతిని తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. దొంగ పాస్ బుక్‌లకు కూడా రైతు భరోసా ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని, చెరువులు రహదారులు డొంకలు అన్నీ ఆక్రమణకు గురయ్యాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల సమయంలో ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, ప్రజలకు ఇచ్చిన మాట మేరకు భూ భారతి తెచ్చామని మంత్రి చెప్పారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దేశ చరిత్రలో నిలచిపోతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందుకు వచ్చారని, తమకు రాజకీయం, అధికారం శాశ్వతం కాదని, ప్రజల సమస్యల పరిష్కారమే తమకు ముఖ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతాంగానికి రూ. 36 వేల కోట్లు వారి అకౌంట్లలో వేశామన్నారు. అనవసరమైన ఖర్చులు తగ్గించి క్రమశిక్షణతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనేది తమ అందరి కోరిక అని, నిక్కచ్చిగా నిర్భీతిగా ధైర్యంగా పాలన చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రహదారుల నిర్మాణం, విశాలమైన రహదారుల నిర్మాణంతో అభివృద్ధి సాధ్యమని మంత్రి పేర్కొన్నారు. దేశచరిత్రలో భూ భారతి చట్టం నిలవబోతోందని, భారత దేశంలో అత్యధిక పంట పండించింది తెలంగాణ రైతాంగమని, దేశానికి అన్నం పెట్టేది రైతాంగమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు. నేత కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉ ందని, అందులోభాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన తెలంగాణ చేనేత అభయహస్తంలో భాగంగా తెలంగాణ నేతన్నకు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్ రూ. 48.00 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు మరియు అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం కింద గరిష్టంగా సంవత్సరానికి నేత కార్మికులకు రూ. 18,000 , అనుబంధ కార్మికులకు రూ. 6,000 అందించడం జరుగుతుందన్నారు. దీంతో దాదాపు 40,000 మంది చేనేత మరియు అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారుచేయబడిన యూనిక్ లోగోను జతచేయడం జరుగుతుందని, తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను మరియు నేత కార్మికుని వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చు. దీంతో తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరిగే అవకాశాలు ఏర్పడతాయని మంత్రిగారు తెలియజేశారు. ఈ పథకం నేత మరియు అనుబంధ కార్మికులందరికీ వర్తిస్తుంది. 18 సంవత్సరాలు నిండి జియో ట్యాగ్ చేయబడిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు మరియు ప్రీలూమ్, ప్రిపరేటరి పనులైన డైయింగ్, -టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్నవారు అర్హులు.

## పార్లమెంట్, అసెంబ్లీ చట్టం చేస్తే కోర్టు ధిక్కరణగా పరిగణించలేం

మొదటిపేజీ తరువాయి..

విచారిస్తూ ఈ మేరకు తీర్పునిచ్చింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ కూడిన ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. "ప్రతి రాష్ట్ర శాసనసభకు ఒక చట్టాన్ని ఆమోదించే పూర్తి అధికారులు ఉంటాయి. ఆ చట్టం రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, న్యాయస్థానం చెప్పేంతవరకూ అది చట్టంగానే ఉంటుంది. ఒకవేళ ఎవరైనా ఇది రాజ్యాంగ విరుద్ధమని, కొట్టివేయాలని భావిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు. చట్టం చెల్లుబాటును, వివాదాలను పరిష్కరించే అధికారం రాజ్యాంగం ద్వారా న్యాయవ్యవస్థకు వచ్చింది" అని కోర్టు అభిప్రాయపడింది.సల్వా జుడుం, స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్ (%హ్రూ%) వంటి సాయుధ పౌర సమూహాలను మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలలో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం వినియోగించడంపై అప్పట్లో తీవ్రమైన ఆందోళనలు రేకెత్తాయి. ఛత్తీస్‌గఢ్ సర్కారు పెద్ద ఎత్తున మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని, సల్వా జుడుం రద్దు చేయాలని, నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని, నక్సలైట్లు చేసిన నేరాలపై దర్యాప్తు చేయాలని నందిని సుందర్‌తో పాటు పలువురు 2007లో సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసారు.జూలై 5, 2011న, సుప్రీంకోర్టు %హ్రూ%లను ఉపయోగించకుండా ఆదేశాలను ఇచ్చింది. అదే ఏడాది ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం 2011లో ఛత్తీస్‌గఢ్ సహాయక సాయుధ పోలీసు దళ చట్టాన్ని సవరించింది. స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్ సేవలను వినియోగిస్తోంది. దీంతో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేసిన చట్టం కోర్టు మునుపటి ఆదేశాలను ఉల్లంఘిస్తోందని ఆరోపిస్తూ 2012లో నందిని సుందర్ పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌ను మంగళవారం విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం తీర్పును వెల్లడించింది. 'పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ఏ చట్టాన్ని కూడా కోర్టు ధిక్కారంగా పరిగణించలేం. ఆ ప్రభుత్వం చేసిన చట్టం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని నిర్ధారణ కాకపోతే అది కోర్టు దిక్కారం కాదు' అని ధర్మాసనం చెప్పింది.

## లష్కరే ముసుగుకు చైనా రక్షణ

మొదటిపేజీ తరువాయి..

సభ్యుడు శశిథరూర్ మండిపడ్డారు. పాకిస్థాన్ ప్రభుత్వం చైనా అండతో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి లోనూ, ప్రెస్‌నోట్‌లోను టీఆర్ఎఫ్ పేరును తప్పించిందని అన్నారు. బ్రెజిల్ దౌత్యవేత్త, బ్రెజిల్ అధ్యక్షుడు ప్రధాన సలహాదారులు సెల్సో అమోరిమ్‌తో జరిపిన సమావేశంలో థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. యూఎన్ ఆంక్షల కమిటీ-కి టీ-ఆర్ఎఫ్‌కు సంబంధించిన సాక్ష్యాలను పలుమార్లు సమర్పించామని, ప్రతి సందర్భంలోనూ తన మిత్రదేశం పాకిస్థాన్‌కు అండగా నిలుస్తూ టీ-ఆర్ఎఫ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటోందని శశిథరూర్ వివరించారు. లష్కరే తొయిబా ఏర్పాటు- చేసిన టీఆర్ఎఫ్ పహల్గాం ఉ గ్రదాడి జరిగిన మరుసటి రోజే దాడికి తామే బాధ్యులమని ప్రకటించిందని, అయితే ఇందువల్ల తలెత్తే పరిణామాల గుర్తించి పాక్‌లోని సోషల్ మీడియా హ్యాండిలర్స్ దానిని డిలీట్ చేశారని చెప్పారు. యూఎన్ఎస్‌సీ ప్రెస్‌మీట్‌లోనూ టీ-ఆర్ఎఫ్ ప్రస్తావన చేర్చాలని ఇండియా పదేపదే కోరినప్పటికీ పాకిస్థాన్ ప్రభుత్వం చైనాలోని తమ మిత్రుల అండతో ఆ పేరును తప్పించిందని, కనీసం దాని ప్రస్తావన కూడా లేదని వివరించారు. ఈ పద్ధతి మారాలంటే భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ ఉండాలన్నారు.

## కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్‌పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేసీఆర్‌కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ మహాధర్నా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై



ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది. అధికార సంస్థల నిర్ణయాలను ప్రశ్నించే స్థాయిలో ఇది కీలక కార్యక్రమంగా మారనుంది.

## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు- వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

## దళిత విద్యార్థుల పేరుతో లూటీ

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై కాగ్ నివేదిక
### ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణ చేయాలి
### పీసీసీ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి

హైదరాబాద్,జూన్ 3(సాక్ష్యం): తెలంగాణలో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కింది. పీసీసీ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌పై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆర్ఎస్ ప్రవీణ్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. దళిత విద్యార్థుల సంక్షేమ పథకాల పేరుతో నిధులను పక్కదారి మళ్లించారని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దళిత పిల్లల పేర్ల మీద వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను ఈ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లూఠీ చేశారని ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు చెప్పి...ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 240 మంది విద్యార్థులకు కోడింగ్ నేర్పించడానికి ఏకంగా నాలుగు కోట్లు- ఖర్చు చేశారని చెబుతున్నారని, ఇది నమ్మదగిన విషయం కాదన్నా సామా రామ్మోహన్ రెడ్డి. మూడు సంస్థల పేరుతో కోడింగ్ శిక్షణ చేపడతామన్నా, కేవలం రెండు సంస్థలకే అనుమతులు తీసుకున్నారు అంటూ మండిపడ్డారు. ఈ--టెండర్ పక్రియ చేపట్టకుండా కోర్సులకు ఖర్చులు చేసినట్టు రామ్మోహన్ ఆరోపించారు. ఐఐటీ-, జేఈఈ ఆన్‌లైన్ కోర్సుల పేరుతో రూ. 20 కోట్లు ఖర్చు చేశారు. ఆర్థిక శాఖ అనుమతి లేకుండా నిధులు విడుదలయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా లక్షా ఇరవై వేల మందికి ఉచితంగా కోడింగ్ శిక్షణ ఇస్తున్నామని, ఇది ప్రభుత్వం చేపట్టిన పారదర్శక కార్యక్రమమని వివరించారు. ఈ ఆరోపణలన్నీ కేంద్రం కాగ్ నివేదికలో పేర్కొన్న విషయాలేనని తెలిపారు. దళిత



విద్యార్థుల పేరుతో భారీగా నిధులు మళ్లించారని, అంబేద్కర్ పేరు చెప్పుకుంటూ, ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వమే విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇతర అంశాలపై కూడా ఆయన స్పందించారు. గత పదకొండు ఏళ్లలో ఎస్సీ గురుకులాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ సాధించలేకపోయారని, ప్రస్తుతం మాత్రం అన్ని సీట్లు భర్తీ అవుతున్నాయని తెలిపారు. యూనిఫాం, దుప్పట్ల వంటి అవసరమైన సదుపాయాలనూ మరవకుండా ప్రవీణ్ వదిలి పెట్టలేదని విమర్శించారు. కంఎ÷-ట్రోల్రర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలో కేంద్రం పొందు పరిచిన అంశాలనే తాము బయట పెడుతున్నామన్నారు. కోడింగ్ విధానంపై ఏడాదికి రూ. 4 కోట్లు- ఖర్చు చేశారని వివరించారు. 240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే రూ. 4 కోట్లు అవుతాయా..? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. మూడు సంస్థల పేరుతో కోడింగ్ నేర్పిస్తానంటూ రెండు సంస్థల నుంచే అనుమతి తీసుకున్నారని గుర్తు చేశారు. దీనికి ఆర్థిక శాఖ అనుమతి కూడా లేదన్నారు. దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఐఐటీ-.. జేఈఈ ఆన్‌లైన్ కోర్స్‌కి రూ.20 కోట్లు- ఖర్చు పెట్టారని.. దీనికి -టెండర్ లేదు.. ఆర్థిక శాఖ అనుమతి సైతం లేదని వివరించారు.ఇప్పుడు కూడా లక్ష 20 వేల మందికి కోడింగ్‌కి తమ ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని చెప్పారు. అదీ కూడా తమ ప్రభుత్వం నేర్పిస్తుందని చెప్పారు. ఆర్ ఎస్ ప్రవీణ్ ఫ్రాడ్‌పై ప్రభుతాన్ని కాగ్ నివేదిక కోరిందన్నారు. అదే విధంగా సమ్మర్ క్యాంప్‌ల పేరు మీద కూడా నిధులు పక్కదారి పట్టించారని పేర్కొన్నారు.చివరకు యూనిఫాం..దుప్పట్లు- కూడా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ వదిలి పెట్ట లేదని చెప్పారు.

# అండగా బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుంద న్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు- ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశరలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు.



కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువుకోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్య్రం డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీ-ఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు.

## అధికారంలో లేకుంటే ఆవిర్భావంలో పాల్గొనరా?

### బిజెపి-బిఆర్ఎస్ కుట్ర రాజకీయాలపై జవాబివ్వండి
### బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

హైదరాబాద్,జూన్3(సాక్ష్యం): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పండగలా నిర్వహించినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. జూన్ 2న భారాస మాత్రమే ఈ వేడుకలను నిర్వహించలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గుర్తుంటుందా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. జూన్ 2న కేసీఆర్ బయటికి రాలేదు. కనీసం అమరవీరులకు నివాళులర్పించలేదు. కేటీఆర్ అమెరికాకు వెళ్లారు.. ఆయనా రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనలేదు. అధికారం లేకపోతే ఈ వేడుకల్లో పాల్గొనరా,అధికారం ఇవ్వకుంటే ప్రజల్లోకి వచ్చేది లేదని భారాస నేతలు ఒక సంకేతం ఇచ్చారు. రాష్ట్రంలో 25.35 లక్షల మంది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసింది. గతంలో భారాస ప్రభుత్వం రుణమాఫీని సక్రమంగా ఎప్పుడూ పూర్తి చేయలేదని ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుందని ఎమ్మెల్సీ కవిత లేఖలో పేర్కొందని ఆది శ్రీనివాస్ తెలిపారు. పొత్తు పెట్టుకోకుండా ఉండటానికి బీఆర్ఎస్ ఉండాలి కదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కేడర్‌ను మభ్య పెట్టేందుకే మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతున్నారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కలిసి కాంగ్రెస్‌ని దొంగదెబ్బ తీయాలని చూస్తున్నారని ఆరోపించారు. కవిత చెప్పిన దెయ్యాలు ఎవరో హరీష్‌రావు సమాధానం చెప్పాలని అన్నారు. పార్టీ ఇంటర్నల్ విషయాలు బయటకి చెప్పిన కవితపై చర్యలు తీసుకుంటారా అని నిలదీశారు. మాజీ సీఎం కేసీఆర్‌కి అధికారం లేకపోతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కూడా చేయరా అని ఆది శ్రీనివాస్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇకపోతే వేములవాడ రాజన్న ఆలయంలో ఇటీ-వల కోడెలు మృతిచెందాయి. ఈ సంఘటన తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. భక్తులు ఇచ్చిన కోడెలు మృతిచెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఈ సంఘటనపై వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కోడెల రక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయితే కోడెలు మృతిచెందిన సంఘటనపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. రాజన్న ఆలయంలో కోడెల మృతిపై సమీక్ష చేశామని ఆది శ్రీనివాస్ తెలిపారు. వర్షాకాలం వ్యాధుల వల్ల కోడెలు చనిపోవడం బాధాకరమని తెలిపారు. కొందరు భక్తులు పాలు కూడా మరువని కోడెలను తీసుకువస్తున్నారని చెప్పారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని విస్తరణ చేస్తున్నామని వెల్లడించారు. పాత ఆలయం, పాత మండపాలు యధావిధిగా ఉంటాయని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

మొదటిపేజీ తరువాయి..

తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా



తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

**U/S 95 ఆఫ్ ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్సీ కోడ్, 2016 క్రింద దాఖలు చేసిన దరఖాస్తు విచారణ నోటీసు**

**శ్రీమతి కె అంజమ్మ w/o కె రాములు** (కార్పొరేట్ రుణగ్రహీత **మెస్సర్స్ కోస్టల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్**కు వ్యక్తిగత హామీదారు) దృష్టికి, రికార్డులో హామీదారుడి చివరి అందుబాటులో ఉన్న చిరునామా H.No. 20-3, ఫ్లాట్ నం. 503, SSB రెసిడెన్సీ, కోదండరామ్ నగర్, గడ్డిఅన్నారం, హైదరాబాద్ - 500080, బ్యాంకు బకాయిలను తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందుకు ఈ వ్యక్తిగత హామీదారుడిపై దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించాలని కోరుతూ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర త్రూ రిజల్యూషన్ ప్రొఫెషనల్ మంగేష్ విఠల్ కేక్రే ద్వారా 25.11.2023న గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, కటక్ బెంచ్ ముందు రిన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్సీ కోడ్, 2016 సెక్షన్ 95 కింద దరఖాస్తు [CP 55/2023] దాఖలు చేయడం జరిగింది.

ఈ దరఖాస్తు విచారణకు పెండింగ్‌లో ఉంది మరియు **09.06.2025న** కటక్‌లోని గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, బెంచ్ ముందు విచారణకు సిద్ధంగా ఉంది. పైన పేర్కొన్న విధంగా ప్రతివాది అంటే **శ్రీమతి కె అంజమ్మ** స్వయంగా లేదా తన అధీకృత ప్రతినిధి ద్వారా విచారణ తేదీలో హాజరు కావచ్చు. ఇమెయిల్ pg.coastalprojects@gmail.comకు అభ్యర్థన పంపడం ద్వారా ఈ పిటిషన్ కాపీని పొందవచ్చు.

**తేదీ : 04-06-2025**
**స్థలం: ఇండోర్**

**మంగేష్ విఠల్ కేక్రే**
**రిజల్యూషన్ ప్రొఫెషనల్**
రిజి. నం. **IBBI/IPA-001/IP-P00539/2017-2018/10964**
**చిరునామా:** 607 చేతక్ సెంటర్, RNT మార్గ్, శ్రీమయ హోటల్ దగ్గర, ఇండోర్ - 452001
**AFA** 31.12.2025 వరకు చెల్లుతుంది.

**U/S 95 ఆఫ్ ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్సీ కోడ్, 2016 క్రింద దాఖలు చేసిన దరఖాస్తు విచారణ నోటీసు**

**శ్రీ కె రాములు తండ్రి కె. సాయిలు** (కార్పొరేట్ రుణగ్రహీత **మెస్సర్స్ కోస్టల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్**కు వ్యక్తిగత హామీదారు) దృష్టికి, రికార్డులో హామీదారుడి చివరి అందుబాటులో ఉన్న చిరునామా H.No. 20-3, ఫ్లాట్ నం. 503, SSB రెసిడెన్సీ, కోదండరామ్ నగర్, గడ్డిఅన్నారం, హైదరాబాద్ - 500080, బ్యాంకు బకాయిలను తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందుకు ఈ వ్యక్తిగత హామీదారుడిపై దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించాలని కోరుతూ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర త్రూ రిజల్యూషన్ ప్రొఫెషనల్ మంగేష్ విఠల్ కేక్రే ద్వారా 25.11.2023న గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, కటక్ బెంచ్ ముందు రిన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్సీ కోడ్, 2016 సెక్షన్ 95 కింద దరఖాస్తు [CP 54/2023] దాఖలు చేయడం జరిగింది.

ఈ దరఖాస్తు విచారణకు పెండింగ్‌లో ఉంది మరియు **09.06.2025న** కటక్‌లోని గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, బెంచ్ ముందు విచారణకు సిద్ధంగా ఉంది. పైన పేర్కొన్న విధంగా ప్రతివాది అంటే **శ్రీ కె రాములు** స్వయంగా లేదా తన అధీకృత ప్రతినిధి ద్వారా విచారణ తేదీలో హాజరు కావచ్చు. ఇమెయిల్ pg.coastalprojects@gmail.comకు అభ్యర్థన పంపడం ద్వారా ఈ పిటిషన్ కాపీని పొందవచ్చు.

**తేదీ : 04-06-2025**
**స్థలం: ఇండోర్**

**మంగేష్ విఠల్ కేక్రే**
**రిజల్యూషన్ ప్రొఫెషనల్**
రిజి. నం. **IBBI/IPA-001/IP-P00539/2017-2018/10964**
**చిరునామా:** 607 చేతక్ సెంటర్, RNT మార్గ్, శ్రీమయ హోటల్ దగ్గర, ఇండోర్ - 452001
**AFA** 31.12.2025 వరకు చెల్లుతుంది.

Can Fin Homes Ltd
(Sponsor: CANARA BANK)
HOME LOANS + DEPOSITS
Translating Dreams into Reality

**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
5-9-100, డోయెన్ ట్రేడ్ హౌజ్, నాంపల్లి, హైదరాబాద్-500 001.
టెలి: 040-23231626, 23233385 మొబైల్: 7625079104
E-mail: hyderabad@canfinhomes.com
CIN:L8511OKA1987LC008699

**స్వాధీనతా ప్రకటన**
**(రూల్ 8(1)) (స్థిరాస్తి కోసం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు ఆ చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ సంతకందారు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా **రుణగ్రహీతలు శ్రీ నాగరాజు కట్ల మరియు శ్రీమతి బి. భార్గవి** నోటీసులో పేర్కొన్న **రూ. 46,06,040/-** (నలభై ఆరు లక్షల ఆరు వేల మరియు నలభై రూపాయలు మాత్రమే) మొత్తాన్ని ఒప్పంద రేట్ల ప్రకారం మరింత వడ్డీతో, ఆ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ **30.05.2024 తేదీన** డిమాండ్ నోటీసును జారీ చేశారు.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **2 జూన్ 2025 తేదీన** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.

సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడమైనది.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు **రూ.46,06,040/-** (నలభై ఆరు లక్షల ఆరు వేల మరియు నలభై రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీకి **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** ఛార్జీకి లోబడి ఉంటాయి.

**స్థిరాస్తి వివరణ**


రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ గ్రామం మరియు మండలం డాక్టర్స్ కాలనీ సర్వే నెం. 9/1 మరియు 9/6లో కొత్తది "శ్రీ పౌలోమి ఆర్కేడ్" నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 402 (బేరింగ్ హౌస్ నెం. 11-15-46/4/402), సాధారణ ప్రాంతాలు, మార్గాలు, మెట్లు మరియు ఒక కార్ పార్కింగ్ 1000 చదరపు అడుగులతో ప్రాంతంతో సహా 1100 చదరపు అడుగుల బిల్టప్ ఏరియా వైశాల్యంతో కలిపి విభజింపబడని వాటా 35.0 చదరపు గజాల విస్తీర్ణం మొత్తం మరియు భూమి సరిహద్దులు : **ఉత్తరం ద్వారా:** ప్లాట్ నెం. 35, **తూర్పు ద్వారా:-** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **పశ్చిమం ద్వారా:-** ప్లాట్ నెం. 55, **దక్షిణం ద్వారా:-** ప్లాట్ నెం. 37, భూమి సరిహద్దులు: **ఉత్తరం ద్వారా:-** ఓపెన్ టు స్కై, **తూర్పు ద్వారా:** కారిడార్, **పశ్చిమం ద్వారా:-** ఓపెన్ టు స్కై, **దక్షిణం ద్వారా:-** ఓపెన్ టు స్కై

**తేది: 04-06-2025**
**ప్రదేశం:** హైదరాబాద్

**సం/- అధీకృత అధికారి**
**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

## ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

### ఆపరేషన్ సిందూర్‌కు అందుకే బ్రేక్
### రాహుల్ గాంధీ విమర్శలు



భోపాల్,జూన 3(సాక్ష్యం): ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు- లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీ-వల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

## సోషల్ మీడియా ప్రొఫైల్ ఉండాల్సిందే

### లాక్ చేసినా అనుమానాస్పద కేసుగా పరిశీలన
### వీసా నిబంధనల్లో పేర్కొన్న అమెరికా

వాషింగ్టన్,జూన 3(సాక్ష్యం): హార్వర్డ్ యూనివర్సిటీలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకునే విదేశీయుల సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తామని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో ఇటీవల తెలిపారు. ఈ మేరకు మార్గదర్శకాలను వివిధ దేశాల్లోని అమెరికా ఎంబసీలకు పంపించారు. సోషల్ మీడియాలో లేని వారు, తమ అకౌంట్‌లను బయటి వారు చూడకుండా ఆంక్షలు పెట్టేవారి వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అంటే, సోషల్ మీడియాలో లేని దరఖాస్తుదారులను కాన్సులార్ అధికారులు అనుమానాస్పదులుగా, తప్పించుకుని తిరిగే వారిగా భావించే ప్రమాదం ఉందని పరిశీలకులు అంటున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్‌లు, గెస్ట్ స్పీకర్లు, టూరిస్టులు.. ఇలా హార్వర్డ్‌ను సందర్శించాలనుకునే వారందరికీ తాజా నిబంధన వర్తిస్తుందని మంత్రి రూబియో తెలిపారు. విదేశీయుల విషయంలో అమెరికా నిబంధనలు మరింత కఠినం చేయనుందనే దానికి సంకేతంగా తాజాగా రూల్స్‌ను భావించాలని పరిశీలకులు చెబుతున్నారు. వీసా ఇంటర్వ్యూలకు సంబంధించి భద్రతా ప్రమాణాల పునఃపరిశీలన కోసం ఉద్దేశించిన పైలట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ నిబంధనలను అమెరికా రూపొందించింది. ఈ నిబంధనలపై న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త విధానంతో ఎవరికీ ప్రయోజనం ఉండదని చెబుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక కం-టె-ంట్ పోస్టు చేయడంతో పాటు- ఆన్‌లైన్‌లో యాక్టివ్‌గా లేకపోయినా అభ్యర్థులు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. వ్యక్తిగత గోప్యత, భావప్రకటనా స్వేచ్ఛ హద్దులను అతిక్రమించేలా తాజా నిబంధనలు ఉన్నాయని విమర్శిస్తున్నారు.

## రాజనీతి శాస్త్ర విభాగంలో పరిశోధన పద్ధతులపై అవగాహన తరగతులు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో నేటినుండి ఈనెల 10 వరకు ఉదయం 9:30 నుండి 1:00 వరకు పరిశోధన పద్ధతులపై అవగాహన తరగతులు నిర్వహించబడుతాయని విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య తెలిపారు. కెయూలో శిక్షణ తరగతులకు సంబంధించిన బ్రోచర్ ను విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య




, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ జి కృష్ణయ్య , అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీకి చెందిన సీనియర్ ప్రొఫెసర్ లతో ఈ క్లాసులో చెప్పించడం జరుగుతుందన్నారు. ఆధునిక సమాజంలో వివిధ సామాజిక , రాజకీయ సమస్యల మీద అధ్యయనం చేసి వాటికి పరిష్కార మార్గాలను వెతకడం కోసం పరిశోధన అనేది కీలకంగా మారినందు వల్ల పరిశోధక విద్యార్థులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజనీతి శాస్త్ర పరిశోధక విద్యార్థులతో పాటు సామాజిక శాస్త్రాలకు సంబంధించిన పరిశోధకులు హాజరుకావాలని అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ క్లాసులకు 90 శాతం అటెండెన్స్ ఉన్న వాళ్లకు సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పరిశోదక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేడు జరిగే మొదటి రోజు క్లాస్ లను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ వల్లూరి రామచంద్రం , సోషల్ సైన్స్ డీన్, యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ హాజరై ప్రారంభిస్తారని వివరించారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 402వ రోజు అన్నదాన కార్యక్రమం

వరంగల్ జూన్ 3 ( సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్రే రత్నాకర్ రెడ్డి కుమారుడు "కర్రే రిషికా రెడ్డి" పుట్టినరోజు సందర్భంగా తండ్రి కర్రే



రత్నాకర్ రెడ్డి సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండ లోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 402వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్రే రత్నాకర్ రెడ్డి,కర్రే రిషికా రెడ్డి, బిట్ల వర్శిని, బిట్ల హాసిని, రమా రాణి, బిట్ల దేవిశ్రీ వల్లభ, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## సంపత్ చిత్తారి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్ సర్కిల్ జూన్ 3 (సాక్ష్యం న్యూస్) :
అల్వాల్ డివిజన్ లోని సంపత్ చిత్తారయ్య కాలనీవాసుల ఆహ్వాన మేరకు కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తోపాటు హెచ్.ఎం.డబ్ల్యు. ఎస్.ఎస్.బి. మేనేజర్ చారితో కలిసి పర్యటించారు. కాలనీలో మురుగు నీటి సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కార్పొరేటర్ ను కోరారు. అవసరమైన చర్యలు తీసుకొని మురుగునీటి సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్, ఇమ్రాన్, సాజిద్, శోభన్, జావేద్, దేవేందర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపు కోవాలి: కలెక్టర్

**సోషల్ మీడియాలో వచ్చే వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**ఇన్చార్జి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**గోవుల అక్రమ రవాణాపై చెక్ పోస్టు ఏర్పాటు**

**అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలిలి**

**సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో**

**బక్రీద్ పండుగ శాంతి కమిటీ లిసమావేశంలో**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 3 జూన్:
బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 7న బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ , పశుసంవర్ధక, రెవిన్యూ, రవాణా,మున్సిపల్ కమీషనర్స్ ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఇన్చార్జి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి కలెక్టర్ శాంతి కమిటీ సమావేశం జరిగింది బక్రీద్ పండుగ ఏర్పాట్ల గురించి, ప్రార్థనా స్థలాల పరిశుభ్రత, గోవుల అక్రమ రవాణాను నివారించడం మరియు , బందోబస్తు నిర్వహణ ఇతర సంబంధిత అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. గోవుల అక్రమ రవాణా జరగకుండా చెక్‌పోస్టులను ఏర్పాటుచేయాలని పోలీసుశాఖకు సూచించారు.గోవులను రక్షించడంలో భాగంగా పోలీస్ శాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి ఆహారం అందించడానికి మున్సిపల్ శాఖ తరపున చర్యలు తీసుకోవాలన్నారు. బక్రీద్ పండుగ



ఏర్పాట్లకు మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు సహకారం అందించాలని తెలిపారు. మెదక్ పట్టణంలో మరియు జిల్లాలోని ఇతర ప్రాంతాలలోని కబేళాల వద్ద నీటి సమస్యలను నివారించడానికి తగిన ఏర్పాట్లు చేయాలి" శానిటేషన్ విషయంలో మున్సిపల్, పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రార్థనా స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏదైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు మరియు అధికారులకు తెలియజేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఏ వర్గానికి చెందిన వారైనా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు సమాచారం అందిస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. జిల్లా ఇన్చార్జి ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే జిల్లాలో పోలీస్ అధికారులు దృష్టికి తీసుకురావాలని స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పోలీస్ యంత్రాంగం, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్, మార్కెటింగ్ శాఖ సంచాలకులు, సహకార శాఖ రిజిస్ట్రార్ కె. సురేంద్రమోహన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ ప్రభాకర్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా రవాణా శాఖ కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరు వైకల్యం బారిన పడకుండా ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఒకే ప్రాంతంలో ఐదు ప్రమాదాలు జరిగితే ఆ ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్లుగా గుర్తించి ఆయా ప్రాంతాలలో ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజు 70 ప్రమాదాలు 20 మరణాలు సంభవిస్తున్నాయని, దేశంలో మన రాష్ట్రం ఐదో స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ





వహించి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. రోడ్డు భద్రతపై పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.విద్యాసంస్థల్లో ఎన్సిసి వలె రోడ్ సేఫ్టీ క్లబ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో ఏర్పాటు చేయాలని, కొత్తగా నిర్మించదున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో కూడా ఇది తప్పనిసరిగా ఉండేలా చూడాలని రవాణా శాఖ, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ మాదిరిగా ఎలక్ట్రానిక్ ఎన్ఫోర్స్మెంట్ సిస్టం అమలు చేస్తూ ఏ ఎన్ పి ఆర్ కెమెరాల కొత్త సాఫ్ట్వేర్ ద్వారా వాహన నంబర్ ఆధారంగా వాహనం యొక్క పూర్తి వివరాలు సేకరించాలని అన్నారు. ఆటోమేటిక్ టెస్టింగ్ సిస్టం ఏర్పాటుకు వెంటనే భూసేకరించాలని ఈ సందర్భంగా కమిషనర్ సూచించారు. హైదరాబాదులో ప్రమాదాల నివారణకు నిర్వహించే శిక్షణకు జిల్లా నుండివిద్యా వాలంటీర్లను పంపాలన్నారు.ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్, టెస్టింగ్ ట్రాకింగ్, వెహికల్ ట్రాకింగ్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాహనాలను ఫిట్నెస్ను ప్రభుత్వం నిర్దేశించిన 30 పారామీటర్ తో చెక్ చేయాలన్నారు . ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రతి నెల సమీక్షలు నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 70 ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, అందులో 60 జాతీయ రహదారి, 10 ఇతర రోడ్డులు గా గుర్తించి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల అవగాహన కల్పించుట జిల్లాలో తొమ్మిది కళాశాలల్లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ క్లబ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డీసీపీ ప్రభాకర్ మాట్లాడుతూ 246 ఏఎన్ పిఆర్ (ఆటోమేటిక్ నేమ్ ప్లేట్ రికగ్నిజేషన్) కెమెరాలను అమర్చి నిత్యం పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రమాదాలు జరగకుండా, ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా,పట్టణంలో రహదారికి ఇరువైపులా ఆక్రమణలను తొలగించడం జరుగుతున్నదని అన్నారు.అంతకుముందు రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ను కలెక్టర్ డాక్టర్ సత్య శారద శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లాల రవాణా శాఖ అధికారులు పురుషోత్తం, శోభన్ బాబు, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఎన్హెచ్ఎఐ టీం లీడర్ సంపత్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కై రెవిన్యూ గ్రామ సదస్సులు

### వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్య రాణి

ఖానాపురం జూన్ 3 (సాక్ష్యం న్యూస్ ) :
భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూభారతి గ్రామ రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్



జిల్లా అదనపు కలెక్టర్ సంధ్య రాణి తెలిపారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని రంగాపురం , మాటువిరారం రెవిన్యూ గ్రామ సదస్సులను మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రైతులసుద్దేశించి మాట్లాడుతూ రైతులు తమ భూ సమస్యలను ప్రభుత్వం నిర్దేశించిన ధరఖాస్తు ఫారంను గ్రామసభలో తీసుకుని వివరాలు నింపి రెవిన్యూ బృందాలకు అందజేయలన్నారు. పట్టా పాస్ బుక్ లో రైతు పేరు తప్పుపడిన ,భూవిస్తీర్ణంలో వ్యత్యాసం ఉన్న సరిచేసుకోవచ్చునన్నారు. భూమికి సంబందించిన సరైన ధృవీకరణ పత్రాలు అందించాలని సూచించారు. కోర్టు కేసులో ఉన్న భూమి ,కుటుంబ వివాదంలో ఉన్న భూసమస్యలు పరిశీలించబడవన్నారు. సాదాబైనామా పత్రాలపై కొనుగోలు చేసిన భూమి కి పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం నుంచి పూర్తి ఆదేశాలు త్వరలో వస్తాయని తెలిపారు. అన్ని గ్రామాలలో సదస్సులు పూర్తయిన తదుపరి గ్రామ సభలో స్వీకరించిన ధరఖాస్తులపై రైతు వారిగా అధికారులు విచారణ జరిపి భూసమస్యలు పరిష్కరించబడుతాయని తులిపారు. రైతులు ,ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో డివిజనల్ అడ్మినిస్టేటివ్ అధికారి టి. శ్రీనివాస్ రావు నేతృత్వంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రైతుల నుండి రంగాపురం గ్రామ రెవెన్యూ శివారు రైతుల నుండి 92 దరఖాస్తులు, మాటు వీరారం గ్రామ రెవెన్యూ పరిధిలో గల రైతుల నుండి 87 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ



ఆఫీస్ వరంగల్ డీ ఏ ఓ రమేష్ డిప్యూటీ తహసీల్దార్ ఎస్ రాజా రేణుక ,ఏ ఎస్ ఓ జి.సుగుణ ,సీనియర్ అసిస్టెంట్ వంశి చౌహాన్ , నర్సంపేట ఆర్డీవో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ జలపతి రెడ్డి ,యంఆర్ ఐ గాయత్రి , ఏఆర్ఐ సిహెచ్ స్వామి , జూనియర్ అసిస్టెంట్స్ గోవర్ధన్ , సుధాకర్ , మాధవి , రమేష్ . శివకోటి ,సతీష్ రెడ్డి, రికార్డు అసిస్టెంట్ ఐలేష్ , స్వామి , రవి , ఆఫిస్ సబార్డినేటర్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో భూ భారతి రెవెన్యూ సదస్సులు షురూ

**జూన్ 03 నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహణ**

**రైతుల నుండి విశేష స్పందన**

**టేక్మాల్ మండలం, షాబాద్ తాండ గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్**

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 3 జూన్:
భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఆధారంగా రెవెన్యూ సిబ్బంది అవసరమైన చోట క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు మంగళవారం టేక్మాల్ మండలం, షాబాద్ తాండ గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంపై ఏప్రిల్ మాసంలో అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అనంతరం చిలిపిచేడ్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి విజ్ఞాపనలు, సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణకు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఈ నెల 3వ తేదీ 20వ తేది వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా 31రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని ఇందులో 929 దాఖస్తులు రావడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి తదుపరి సమస్యల పరిష్కారానికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు . ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా సదస్సుకు వచ్చిన ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## గ్రామీణా విత్తన ఉత్పత్తి పథకం రైతులకు ఎంతో ఉపయోగకరం

### మార్కెట్ వైస్ ఛైర్మన్ హరిబాబు

ఖానాపురం జూన్ 3( సాక్ష్యం న్యూస్ ) : రైతులు క్షేత్రస్థాయిలో నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేసుకోవడానికి నాణ్యమైన గ్రామీణా విత్తన ఉత్పత్తి పథకం ఎంతో ఉపయోగపడుతుందని నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం , వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం



సంయుక్తంగా అమలు చేస్తున్న “నాణ్యమైన గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం”ను ఖానాపురం రైతు వేదిక భవన్ లో ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఖానాపురం మండలంలో ఉన్నటువంటి 14 రెవెన్యూ గ్రామాలకు, ప్రతి రెవెన్యూ గ్రామానికి, ముగ్గురు రైతులకు, అనగా,వరంగల్ 44 వరి రకము(సిద్ధి) ,2 విత్తన సంచులు(ఒక్కొక్క సంచి 10 కిలోల చొప్పున) ఇద్దరికి , వరంగల్ 121 కందిరకం ( ఒక్కొక్క సంచి 3 కిలోల చొప్పున) ఒక్కరికి రైతులకు, రాయితీలో అందజేయడం జరిగిందన్నారు. ప్రస్థుత వాన కాలానికి విత్తనాన్ని పొందిన రైతులు, మేలైన పద్ధతిలో సాగు చేసి, బెరుకులు లేకుండా జాగ్రత్తలు పాటించి, నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేసుకొవాలన్నారు. పండించిన రైతులు ,ఇతర రైతులకు నాణ్యమైన విత్తనం తదుపరి పంట సీజన్లకు అందజేసేటటువంటి మహోత్తర కార్యక్రమం అని అన్నారు. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని, బహిర్గత మార్కెట్లో కంటే తక్కువ ధరకు, రైతు క్షేత్రస్థాయిలో నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాలుగు క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పరుచూరి సుబ్బారావు, ఎడ్ల వాసుదేవరెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పట్టణంలో ధ్వంసమైన రోడ్డు బాగు చేయాలి

### నారాయణఖేడ్ పట్టణ రోడ్డు తో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నారాయణఖేడ్ జూన్ 03( సాక్ష్యం న్యూస్ ): నారాయణఖేడ్ మున్సిపాలిటీ టౌన్ లో రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో చక్రవర్తి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం ఏరియా



కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీ టౌన్ లో మంగళ పేట్ నుండి రాజీవ్ చౌక్ వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో చిన్నపాటి వర్షానికి నీళ్లు నిలవడంతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు నీళ్లు నిలవడంతో ఏడ గుంత ఉందో తెలియక ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితి ఉందన్నారు వాహనాలు వెళు తున్న క్రమంలో ప్రజలపై బురద నీళ్లు పడడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున టౌన్ లో నూతన రోడ్డు వేసి సమస్య పరిష్కరించాలని అన్నారు మరియు సేవాలాల్ చౌక్ నుండి బైపాస్ వరకు రోడ్డు శాంక్షన్ అయింది రోడ్డు పూర్తి చేయకుండా కంకర వేసి వదిలేయడంతో రోడ్డు పైన నీళ్లు నిలవడంతో వాహనాలు ప్రజలు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున ఆ రోడ్డును కూడాత్వరలో పూర్తి చేస్తే వర్షాకాలం నుండి ప్రజలు ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి రోడ్డు వెయ్యాలని అన్నారు

## బొల్లు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఓయులో ఘనంగా మాజీమంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 3: మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు జన్మదినోత్సవ వేడుకలను ఓయూలో టిఆర్ఎస్వి నేతలు ఘనంగా



జరుపుకున్నారు. సందర్బంగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి బొల్లు నాగరాజు ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ వేదికగా కేక్ కట్ చేసి అనంతరం నిరుద్యోగ విద్యార్థులకు కాంపిటేటివ్ బుక్స్ పంపింణి చేయడం జరిగింది.ఈ సందర్బంగా బొల్లు నాగరాజు యాదవ్ మాట్లాడుతు హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన తెగును ప్రదర్శించి రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ బాటలో నడిచిన యోధుడన్నారు. సాధించిన తెలంగాణలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా కాళేశ్వరం నిర్మాణంలో కీలక పాత్ర పోషించి సాగునీటి రంగంలో అద్భుతాలను సృష్టించారని తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి, ఆర్థిక శాఖ మంత్రిగా తెలంగాణ ప్రజల మెచ్చే విధంగా ముందుకు సాగిన నాయకుడు హరీష్ రావు అన్నాడు. నేడు ప్రతిపక్షంలో కూడా ప్రతిక్షణం ప్రజాపక్షమై పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసాలపై ప్రజల పక్షాన యుద్ధం చేస్తున్న ధీరోదాత్తుడు హరీష్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పెద్దమ్మ రమేష్, జంగయ్య, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేందర్ రావు, అవినాష్, ప్రసాద్, ఆదర్శ్, జ్యోతి, సింధు తదితరులు పాల్గొన్నారు.

# సుముహూర్తంలో ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట. దత్తాత్రేయ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట లో భాగంగా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు లో మంగళవారం 25 వేద పండితుల



మంత్రోచ్ఛరల మధ్యన, శివోపాసకులు శాస్త్రుల వామన శర్మ, గణపతి శర్మల ఆధ్వర్యంలో, శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో ఈ ప్రాణ ప్రతిష్ట వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం 9:30 గంటలకు గోపూజ, గోవు ఆలయ ప్రదక్షిణ, యాగశాల ప్రదక్షిణ, ప్రవేశబరి, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య స్థాపన, మార్జన, దీక్షాధారణ, అఖండ స్థాపన, గురు మంటపారాధన, క్షేత్రపాలక వాస్తు, ప్రసాద ప్రదక్షిణం, అగ్ని మథనం, నీరాజనం మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ, అలాగే ఇదే రోజు సాయంత్రం ఐదున్నర గంటలకు వేద స్వస్తి మృత్సంగ్రహణ, అంకురారోపణ, అగ్ని ప్రతిష్టాపన, మదనాగ్ని, మూర్తిహెూమ, ఆవరణ హెూమం, ధ్వజారోహణ, భేరిపూజ, చూర్ణికపఠనములు, యాగశాల బలిహరణ లతో పాటగా చివరగా మంగళహారతి మంత్రపుష్పాలతో మొదటి రోజు పూజలను ముగించారు.

### ప్రతిష్ట వేడుకలకు హాజరైన ప్రముఖులు

గూడూరు గ్రామ శివారులోని శ్రీ గురుఫీఠం లో మూడు రోజులపాటు జరగనున్న కలియుగ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం, గురు పరంపర పంచవటి సయిత ధ్వజస్తంభ ఆలయ శిఖర బలి పీఠాధి ప్రతిష్ట వేడుకలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ ప్రతిష్ట పూజాది క్రతువులకు మంగళవారం ప్రముఖులు హాజరై దేవాలయాలల్లో మూలమూర్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, యాగశాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు, ప్రతిష్ట ఉత్సవాలు తిలకించిన వారిలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణ గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్ద గోని స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్ దంపతులు ట్రస్టు సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్,



నోముల హనుమంతు తదితరులు ఉన్నారు. తొలిరోజు విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలకు వివిధ గ్రామాల నుంచి అలాగే గూడూరు, శివంపేట గ్రామాల నుంచి సాధారణ భక్తులు సైతం పెద్ద సంఖ్యలో గురు పీఠానికి చేరుకొని అక్కడ జరుగుతున్న పూజా కతృవులను, యాగాలను చూసి తన్మయత్వం పొందారు. భక్తులకు యాజమాన్యం శ్రీ గురు పీఠం చారిటబుల్ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివ కుమార్ గౌడ్ రమాదేవి దంపతుల పర్యవేక్షణలో వేద పండితులకు, సాధారణ భక్త జనాలకు వేర్వేరుగా అన్నదానం చేశారు.

# రెవెన్యూ గ్రామసభలను భూ సమస్యలు ఉన్న రైతులు,ప్రజలు వినియోగించుకోవాలి

### జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు
### భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టం
### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జూన్ 3 (సాక్ష్యం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం – 2025,



రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయనైనదనీ, జిల్లా కలెక్టర్ అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా దంతాలపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు, రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు, ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని, సమాచారం అందించడం జరిగిందన్నారు, మంగళవారం ఆయన మహబూబాబాద్ మండలం సింగారం, నెల్లికుదురు మండలం, వావిలాల రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామసభలను



పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు, సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డిస్కులను ఏర్పాటు చేయాలన్నారు, వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు, జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె. వీరబ్రహ్మచారి,కురవి మండలం తిరుమలపురం, మొగిలిచర్ల, రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను పరిశీలించారు, ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు,

# ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**జిల్లాలో విత్తనాలు,ఎరువులు, యూరియా, డిఏపి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి**
**పట్టణం అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయండి**
**మెడికల్,ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కాలేజీ, హార్టికల్చర్ యూనివర్సిటి ల నిర్మాణం, కార్యకలాపాల నిర్వహణకు వేగంగా చర్యలు తీసుకోవాలి**
**భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలి**
**అధికారులు అభివృద్ధిలో భాగస్వాములై అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలి**
**పదవ తరగతి ఫలితాలపై జిల్లా యంత్రాంగంకు అభినందనలు**
**ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 3 (సాక్ష్యం న్యూస్) కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డిఎఫ్ఓ విశాల్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి, లతో కలిసి రాష్ట్ర, ఉమ్మడి జిల్లా, మహబూబాబాద్ అధికారులతో జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద వాడికి సొంత ఇంటి నిర్మాణం అని ఈ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలని ద్రుడ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు జిల్లాలోజూన్ పదవ తారీకు వరకు ప్రోసిడింగ్ కాపీలు మంజూరు చేసి బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసిన



అన్నిటికీ డబ్బులు వెంటనే ఇవ్వాలని సూచించారు, గత పది సంవత్సరాల నుండి పేదవారికి సొంత ఇల్లు నిర్మాణ పథకం ప్రవేశ పెట్టలేదని, ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక రిచ్ ద్వారా ప్రభుత్వ నిబంధనల కూపన్లను జారీ చేయాలన్నారు, ప్రస్తుత వానకాల పరిస్థితుల దృశ్య జిల్లాలో తగినన్ని ఎరువులు, సిద్ధంగా ఉంచుకోవాలని, కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే పీడీ యాక్ట్ నమోదు చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని అన్నారు, రైతులు వరి ధాన్యంతో పాటు హార్టికల్చర్ ఇతర వాణిజ్య ఉద్యానవన పంటల వేటకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు, జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయిన అందుకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని మిగిలిన ధాన్యం కొనుగోళ్ల రెండు మూడు రోజుల్లో పూర్తిచేయాలని కోరారు, పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖను యంత్రాంగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు విద్యాశాఖ చూపిన ప్రతిభ ఆధారంగా అన్ని విభాగాల అధికారులు జిల్లాను అన్ని పారామీటర్లలో ముందు వరుసలో ఉంచాలని సూచించారు, మహబూబాబాద్ జిల్లాలో జేఎన్టీయూ, మెడికల్ కాలేజ్, డిగ్రీ కాలేజ్,



హార్టికల్చర్ యూనివర్సిటీ లకు కేటాయించిన స్థలాలను స్వాధీనపరిచి పనుల పురోగతిలో ఉన్న త్వరితగతిన పూర్తి చేయాలని అందుకు తగిన ప్రణాళికలు వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, మహబూబాబాద్ జిల్లా ను విద్యా హబ్ గా తీర్చిదిద్దాలన్నారు, కేవలం విద్యుత్ ద్వారా మాత్రమే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు, మహబూబాబాద్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని, సూచించారు, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇండోర్ స్టేడియం, బతుకమ్మ ఘాట్, ట్యాంక్ బండ్, రోడ్డు విస్తరణ పనులు, స్మృతి వనం, ఇన్నర్ రింగ్ రోడ్డు, కూరగాయల మార్కెట్ గాంధీ పార్క్ వినియోగంలోకి తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు, నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపల్ కార్యకలాపాల నిర్వహణ కోసం నూతన భవనం, రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కాలేజ్, ఎస్సీ కమ్యూనిటీ హాల్, మినీ స్టేడియం, స్వాగత తోరణాలు, బతుకమ్మ ఘాట్ అండర్ డ్రైనేజ్, డంపింగ్ యార్డ్, మెప్మా నూతన భవన నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్, రోడ్ల విస్తరణ లైబ్రరీ, ఫైర్ స్టేషన్, డిగ్రీ కాలేజ్, సబ్ స్టేషన కార్యకలాపాలు, టెండర్ నిర్వహణ కావలసిన పరిపాలన అనుమతుల కోసం జిల్లా యంత్రాంగం వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, మహబూబాబాద్, కేసముద్రం లలో మార్కెట్ యార్డుల విస్తరణ పనుల కోసం స్థలాలను పరిశీలించాలని తెలిపారు, నారాయణపురం గ్రామ భూ సమస్యలకు నూతన భూభారతి చట్టం ద్వారా సత్వర పరిష్కారం చూపి చర్యలు తీసుకోవాలన్నారు, గిరిజన జిల్లా ఆయన మహబూబాబాద్ లో బంజారా భవన్ నిర్మాణానికి స్థల సేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములను గుర్తించి సంరక్షించాలని భవిష్యత్తులో ప్రజల సౌకర్యార్థం వాటి వినియోగం చేయాలని కోరారు, గతంలో వచ్చిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న చెరువుల కాలువల మరమ్మత్తులు వెంటనే చేయాలని సూచించారు, కేసముద్రం ప్రాంతంలోని దేవాలయాల పునరుద్ధరణ, అభివృద్ధి కోసం శాస్త్రృత్తోంగ ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు, జిల్లాలో చేపట్టబోయే విద్యాసంస్థల తదితర ప్రభుత్వ కార్యాలయాలలో అన్ని మౌలిక వసతులు టాయిలెట్స్ డైనింగ్ తరగతి గదులు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉన్నత స్థాయిలో నిర్మించాలన్నారు నిర్మించాలన్నారు, గత ధరణి పోర్టల్ ద్వారా భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ అనేక ఇబ్బందులు పడ్డారని ప్రస్తుత ప్రభుత్వం నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి మార్గం వేసిందన్నారు అందులో భాగంగానే ఈరోజు నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు, అధికారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలని సూచించారు, ఈ అభివృద్ధిలో టూరిజం ఇతర విభాగాల నుండి నిధుల సమీకరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి గారితో మాట్లాడి విధులు సమీకరించడం కోసం కృషి చేస్తాను అన్నారు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు తీసుకోవాల్సిన ప్రణాళికలపై వివరించారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సలహాదారులు, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు తెలిపిన సూచనల ప్రకారం ఎలాంటి డివియేషన్ లేకుండా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు, సమావేశం అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండే విధంగా పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## జగన్ రాక్షస పాలనకు తెరదించి ఏడాది

### ఐదేళ్ల మోసానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి
### వెన్నుపోటు దినమంటూ కొత్తనాటకాలు వద్దు
### మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి,జూన్3(సాక్ష్యం): వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. ఐదేళు ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. జూన్ 4న వైకాపా నేతలు పశ్చాత్తాప దినంగా నిర్వహించుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పాలన చూసి ఆ పార్టీ నేతలు ఓర్వలేకపోతున్నారు. అలవాటు ప్రకారం అసత్యాల ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. తల్లి, చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్‌ను ప్రజలు నమ్మట్లేదు. ఇదే వైఖరి కొనసాగితే వైకాపా పరిస్థితి గుండుసున్నానేనని అనగాని విమర్శించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనకు సరిగ్గా ఏడాది క్రితం ప్రజలు ముగింపు పలికారని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రజలను వేధించిన సైకో నేతకు చాచి కొట్టినట్లు బుద్ధి చెప్పారని అన్నారు. ఐదేళ్ల పాటు- ప్రజలకు చేసిన మోసానికి జగన్మోహన్‌రెడ్డి నిజానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని.. కానీ వెన్నుపోటు- దినమంటూ డ్రామాలు ఆడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. మంగళవారం అమరావతిలో మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్, వైసీపీ నేతలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చిన జూన్ 4వ తేదీని వైసీపీ నేతలు పశ్చాత్తాప దినంగా జరుపుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు జరుగుతున్న మేలును చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని.. అందుకే అలవాటు- ప్రకారం అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తల్లికి, చెల్లెళ్లకే వెన్నుపోటు- పొడిచిన జగన్‌ను ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ఆయన ఇదే వైఖరితో కొనసాగితే వైసీపీ పరిస్థితి గుండుసున్నాకు చేరుకుంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు. గంజాయి అమ్మే రౌడీ మూకలను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన జగన్ సిగ్గుపడాలి అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యలు చేశారు.

తొమ్మిది కేసులు ఎదుర్కొంటున్న జాన్ విక్టర్ అమాయకుడైన అడ్వకేట్ అంటూ చెప్పడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీ మూకలతో దాడులు చేయించడమే రాజకీయంగా నడిపిన వ్యక్తి జగన్ అంటూ విరుచుకు పడ్డారు. గత ఎన్నికల్లో జగన్ రౌడీ రాజకీయానికి చెంప చెళ్లుమనిపించినా.. క్రిమినల్ బుద్ధి అయితే ఇంకా మారలేదన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యం కుటు-ంబాన్ని కనీసం పరామర్శించని జగన్.. గంజాయి ముఠా వద్దకు మాత్రం పరిగెత్తుకొని వెళ్లారంటూ ఫైర్ అయ్యారు. జగన్‌కు తెలిసిందల్లా అరాచకం, బెదిరింపులు, అవినీతి, విధ్వంసం మాత్రమే అంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు.

## ప్రజలంటే జగన్‌కు అసహ్యం

### ఆయన తీరే ఇందుకు నిదర్శనం
### బ్లేడ్ బ్యాచ్‌లకు జగన్‌ను గౌరవ అధ్యక్షుడు
### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు

అమరావతి,జూన్ 3(సాక్ష్యం): గంజాయి వ్యాపారులు, డ్రగ్ డీలర్లు, బ్లేడ్ బ్యాచ్‌లకు జగన్‌ను గౌరవ అధ్యక్షుడిగా నియమిస్తే బాగుంటుందేమో అని పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ఎద్దేవా చేశారు. గంజాయి అమ్మడం, ఆడపిల్లలను వేధించడం నేరం కాదన్నట్లుగా జగన్ మాటలు ఉన్నాయన్నారు. తాజాగా జగన్ వ్యాఖ్యలపై స్పందించారు. గతంలో మతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టారన్నారు. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజలంటే జగన్ కి కోపం రోజురోజుకూ పెరిగిపోతోందని ఆరోపించారు. ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డికి విపరీతమైన అసహ్యం కలుగుతోందని విమర్శించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తి రౌడీ షీటర్లు, చైన్ స్నాచర్లు, బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి వ్యాపారులకు మద్దతు ఇవ్వడం ఏమిటి? సభ్య సమాజం ఏమనుకుంటుందనే కనీస ఆలోచన జగన్‌కు లేదని మండిపడ్డారు. సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నాడని ప్రశ్నించారు. జగన్‌కు రాజకీయ భవిష్యత్తు లేదని.. ప్రజాసేవకు పనికిరాడని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు విమర్శించారు.రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగింది. జగన్ సహచరులు, అనుచరులు, బంధువులు, మిత్రులు రాష్ట్రాన్ని దోచేశారు. కొందరు జైళ్లకు వెళ్తున్నారు. ఈ నేరాలకు సంబంధించిన ఆధారాలు అన్ని తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయి. తన పాలనలో జరిగిన నేరాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ చౌకబారు ఎత్తుగడలు వేస్తున్నారు. పోలీసులపై హత్యాయత్నం చేస్తే వారిని సమర్థించారు. తెనాలిలో పోలీసులు వల్ల పెద్ద నేరం జరిగినట్లు- మాట్లాడి, రౌడీలను పొగడడం జగన్‌కు సంస్కారం లేని తనాన్ని చూపిస్తుంది. గంజాయి విక్రయం, ఆడపిల్లల వేధింపు నేరాలు కాదన్నట్లు- ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. చీరాలలో కిరణ్ కుమార్ అనే వ్యక్తిని మాస్క్ పెట్టుకోలేదని కొట్టి చంపారు. డాక్టర్ సుధాకర్‌ను మాస్క్ అడిగినందుకు నడిరోడ్డుపై దాడి చేసి చంపారు. గురజాలకు చెందిన దోమతోటి విక్రమ్‌ను హైదరాబాద్ నుంచి పిలిపించి వైసీపీ గూండాలు హత్య చేశారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుని పోలీసులు కిరాతకంగా వేధించారు. ఇసుక దందా గురించి ప్రశ్నించిన వరప్రసాద్‌ను పోలీస్ స్టేషన్‌లో శిరోముండనం చేసి అవమానించారు. ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి, శవాన్ని డోర్ డెలివరీ చేశారు, కేసు పట్టించుకోలేదు. ప్రజలకు శాంతి భద్రతలు కల్పించడం, ఆడపిల్లల రక్షణ, గంజాయి నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అయితే, జగన్ ఈ ప్రయత్నాలను అడ్డుకుంటు-న్నారు. గతంలో మతాల మధ్య, ఇప్పుడు కులాల మధ్య విభేదాలు రెచ్చగొడుతున్నారు. విజయసాయి రెడ్డి వంటి పాత ముద్దాయిలు పక్కకు వెళ్లిపోయారు, కొత్త వారిని చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే కుట్రలు, కుయుక్తులతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

## తుని కేసును తిరగదోడే ఆలోచన లేదు

### అప్పీల్‌కు వెళ్లే యోచనను విరమించుకున్న ప్రభుత్వం

అమరావతి,జూన్3(సాక్ష్యం): తుని ఘటనలో నమోదైన కేసును తిరగదోడే ఉద్దేశం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. కేసును కొట్టివేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే యోచన లేదని తెలిపింది. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని అధికారులను ఆదేశించింది. విషయం ప్రభుత్వ పెద్దల దృష్టికి రాగానే అప్పీల్ ఆలోచన విరమించు కోవాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఏ స్థాయిలో ఆమోదంతో ఈ ఫైల్ నడిచిందనే అంశంపై ప్రభుత్వం ఆరా తీస్తోంది. కేసుపై ఆర్పీఎఫ్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్లు అధికారులు గుర్తించారు. సున్నితమైన ఇలాంటి అంశాలపై అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని అధికారులను ప్రభుత్వం హెచ్చరించింది. ప్రభుత్వ ఆదేశాలతో జీవోను రద్దు చేస్తూ ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. కేసుపై ఆర్పీజీ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ- కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్టు గుర్తించింది. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని ప్రభుత్వం నుంచి అధికారులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. దీనికి సంబంధించి ఎవరు బాధ్యులు అనేదానిపై పరిశీలన చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించింది. తుని కేసును కొట్టివేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే ఆలోచన ప్రభుత్వానికి లేదు అని అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు.

# రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

**కూటమి ప్రభుత్వాన్ని త్వరగా సాగనంపాలి**
**నడిరోడ్డులో యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం**
**చంద్రబాబు రాకతో సంక్షేమం ఆగిపోయింది**
**రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పింది**
**రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవంలో నిరసించండి**
**తెనాలి పర్యటనలో వైసిపి అధినేత జగన్ విమర్శలు**





గుంటూరు,జూన్ 3(సాక్ష్యం): కూటమి పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని.. లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందని.. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఎంతమాత్రం మంచిది కాదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెనాలిలో పర్యటించిన ఆయన.. నడిరోడ్డులో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ దాష్టికాన్ని ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. మా హయాంలో ప్రతీ వర్గానికి సంక్షేమం అందింది. కానీ, చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతి వ్యవస్థ నీరుగారింది. ఫీజురీయింబర్స్‌మెంట్ కింద 3,600 కోట్ల రూపాయిలు బకాయిలు పేరుకుపోయాయి. విద్యారంగం పూర్తిగా నాశనమైంది. వైద్యరంగం దివాళా తీసింది. రైతు భరోసా లేదు. ఉచిత పంటల బీమా, ఈ-క్రాప్ లేదు. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఏమాత్రం మంచిది కాదు. ఎంత త్వరగా సాగనంపితే ప్రజలకు అంత మేలు. రేపు రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నాం. ప్రతీ ఒక్కరూ ఈ నిరసనల్లో పాల్గొనాలి అని జగన్ పిలుపు ఇచ్చారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పిందని.. పోలీస్ వ్యవస్థ దిగజారిపోయిందని జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను అణగ దొక్కుతున్నారు. మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. రెడ్‌బుక్‌తో వేధించి హింసిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యం అన్నారు. తెనాలి పోలీసుల చేతిలో దళితులు, మైనారిటీల ముగ్గురు పిల్లలు దెబ్బలు తిన్నారు. రాకేష్ హైదరాబాద్‌లో జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆ యువకుడు తెనాలిలోనే ఉండడం లేదు. పాత కేసులో వాయిదా కోసం తెనాలికి వచ్చాడు. రాకేష్‌ను చూడడానికి అతని స్నేహితులు వచ్చారు. వాళ్లు కూడా మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా ఉంది. ఐతా నగర్‌లో సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ ఎవరితో గొడవ పడుతుంటే ఈ యువకులు అడ్డుకున్నారు. గొడవ పడుతున్న కానిస్టేబుల్‌ను వీళ్లు ప్రశ్నించారు. కేవలం కానిస్టేబుల్‌ను ప్రశ్నించడం వీళ్లు చేసిన తప్పా?. ఏప్రిల్ 24న కానిస్టేబుల్‌ను యువకులు ప్రశ్నించారు. 25న పోలీసులు మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాను కొట్టుకుంటూ తీసుకొచ్చారు. తెనాలి పీఎస్‌లో కూడా పడేసి కొట్టారు. ఏప్రిల్ 26న ఐతానగర్‌లో నడిరోడ్డు మీద పడేసి ముగ్గురిని చితకబాదారు. కొట్టొద్దని వేడుకున్నా పోలీసులు వదల్లేదు. యువకుల పరువు ప్రతిష్టలతో ఆడుకుంటూ పడేసికొట్టారు. విక్టర్ జేబులో కత్తి పోలీసులే పెట్టారు. ఈ వ్యవహారంలో తెనాలి టూటౌన్ సీఐ, మరో పీఎస్ సీఐ కూడా ఉన్నారు. ఇద్దరూ వీఆర్వో సమక్షంలో పంచనామా రాసుకున్నారు. అరెస్ట్ చేసిన వాళ్లను సకాలంలో కోర్టు ముందు ప్రవేశపెట్టలేదు. ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఈ ఘటన జరిగిన తర్వాతే ముగ్గురి మీద రౌడీషీట్ తెరిచారు. పోలీసులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారనేది అర్థమవుతోంది. పోలీసులే తీర్పులు ఇస్తున్నారు. జరుగుతున్నది అన్యాయం అని తెలిసి కూడా.. ఎల్లో మీడియా బ్యాచ్ దారుణంగా కథనాలు ఇచ్చింది. గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లంటూ పరువు తీస్తూ కథనాలు ఇచ్చాయి. కేసులు ఎవరి మీదా అయినా ఉండొచ్చు. ఆ వ్యహారాన్ని కోర్టులు చూసుకుంటాయి. చంద్రబాబుపై 24 కేసులున్నాయని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా?. పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా?. ఇలా చేసే నైతికత పోలీసులకు ఉందా? ఇది ధర్మమేనా?. పరువు, ప్రతిష్టలు తీసే హక్కు పోసులకు ఉందా?. నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు? పోయిన ఆ కుటుంబాల పరువును ఎవరు తీసుకొస్తారని జగన్ ప్రశ్నించారు. జగన్ వెంట అంబటి రాంబాబు తదితరులు ఉన్నారు.

## నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శలా

### దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ
### ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

అమరావతి,జూన్3(సాక్ష్యం): నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శ.. దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ అని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు



అన్నారు. గంజాయి బ్యాచ్ సానుభూతి పలకడం బాధాకరమని రఘురామకృష్ణంరాజు అన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలుండవు అనే సామెత జగన్‌లాంటి వారిని చూసే వచ్చింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి రాజకీయంగా ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులపై హత్యాయత్నం చేసిన నిందితులకు జగన్ అండదండలా? నాడు ఎంపీగా ఉన్నప్పుడు అప్పటి అధికారి సునీల్‌కుమార్‌తో నన్ను కస్టడీలో కొట్టించింది జగనే. ఆయన్ను చూసి జాలిపడటం తప్ప ఇంకేమీ చేయలేం అని రఘురామ ఎద్దేవా చేశారు. అరాచకాలు చేసినవారికి జగన్ మద్దతివ్వడం దారుణమని చెప్పారు. డాక్టర్ సుధాకర్‌ను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. తనకు ఓటేయని ప్రజలపై వైసీపీ వెన్నుపోటు- దినోత్సవం చేస్తోందని ధ్వజమెత్తారు. హెల్త్ కార్డ్ కోసం కొంతమంది నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చి మరి తెల్లరేషన్ కార్డు తీసుకుంటున్నారని.. అలా చేయొద్దని రఘురామకృష్ణంరాజు కోరారు. హెల్త్ కార్డ్ ఉన్న ప్రతి పౌరుడికి రూ. 25 లక్షలు కవరయ్యేలా చూడాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోందని రఘురామకృష్ణంరాజు చెప్పారు. ముందు తమ కమిటీ రిపోర్ట్‌ని అసెంబ్లీ స్పీకర్‌కు ఇస్తామని వెల్లడించారు. అవసరం లేకుండా కొంతమంది రేషన్ తీసుకోవడం వల్లే బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని అన్నారు. ఇప్పుడు కోటి 40 లక్షలు మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని వివరించారు. ఏపీలో మొత్తం కోటి 70 లక్షల కుటుంబాల్లో.. కోటి 40 లక్షలు బీపీఎల్ కిందే ఉన్నారనే విషయాన్ని నమ్మడం కష్టమని అన్నారు. రేషన్ అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వస్తే వారికి హెల్త్‌కార్డ్‌లో భాగంగా రూ. 25 లక్షలు కవరయ్యేలా చేస్తామని వివరించారు రఘురామకృష్ణంరాజు.ఏపీ ప్రభుత్వం రేషన్‌కు రూ.5, 100 కోట్లు- ఇస్తోందని.. ఇందులో రూ. 2000 కోట్లు- రేషన్‌లో మిగిలితే ఆ మొత్తం విద్యాశాఖకు ఖర్చు పెడితే నాణ్యమైన విద్యా లభిస్తుందని రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించారు. హెల్త్ కార్డ్, రేషన్ కార్డు, పెన్షన్ కార్డులను వేర్వేరుగా ఇస్తే ఎలా ఉంటుందనే విషయాన్ని తమ కమిటీ- ఆలోచించిందని చెప్పారు. ఈ విషయాన్ని అసెంబ్లీ స్పీకర్ ద్వారా ఏపీ ప్రభుత్వానికి అందించాలని నిర్ణయించామని తెలిపారు. 15 రోజులకు ఒకసారి తమ కమిటీ సమావేశం అవ్వాలని నిర్ణయించామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో పిటీ-షన్ కమిటీ- ఒక్కసారి కూడా సమావేశం కాలేదని అన్నారు. రేషన్ అవసరం లేకపోతే ఆ మేరకు నగదు బదిలీపై చర్చిస్తున్నామని తెలిపారు. కోటి 46 లక్షల రేషన్ కార్డులకు నగదు ఇస్తే ధాన్యం ఎవరు కొంటారని ప్రశ్నించారు. బియ్యం ఇవ్వకుండా డబ్బులు ఇస్తే ధాన్యం కొనరా అని అడిగారు. రేషన్ షాప్‌లో రేషన్ మాత్రమే కాకుండా అన్ని ప్రొవిజన్‌లు ఉండేలా చూసే ఆలోచన కూడా ఉందని అన్నారు. ఇప్పుడు అవసరం ఉన్న వారికి రేషన్ ఇంటి డెలివరీ అవుతుందని రఘురామకృష్ణంరాజు పేర్కొన్నారు.

## చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదు

### చీప్ పాలిటిక్స్‌లో ఆరితేరిన జగన్
### జగన్ వ్యాఖ్యలపై మంత్రుల మండిపాటు

అమరావతి,జూన్3(సాక్ష్యం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదంటూ ఫైర్ అయ్యారు. మంత్రి సవిత మాట్లాడుతూ.. జగన్ ఒక రంగుల రెడ్డి అని.. ఆయనవి చీప్ పాలిటిక్స్ అంటూ విరుచుకుపడ్డారు. తల్లిని, చెల్లిని మోసం చేసింది జగన్ అని వ్యాఖ్యలు చేశారు. గతంలో ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చారని.. గత 5 ఏళ్లలో దళితులపై దాడులు ఎలా చేశారో చూశామన్నారు. జగన్ రౌడీ షీటర్లను పరామర్శించడం అంటే అరాచకాలను ప్రోత్సహించడమే అని అన్నారు. జగన్ ఖబడ్దార్.. మీకు చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదని హెచ్చరించారు.అన్నమయ్య జిల్లాలో డ్యాం కొట్టుకుపోయి 42 మంది చనిపోతే ఎందుకు పరామర్శించ లేదని ప్రశ్నించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు- పొడిచింది జగన్ కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు బుద్ధి చెప్పారో ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవుపలికారు. వైఎస్ వివేకాను చంపితే వాళ్ళకు ఎందుకు న్యాయం చేయలేదని నిలదీశారు. ఎన్నికల హామీలు ఎన్ని అమలు చేశారో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. రైతులను జగన్ ఎలా మోసం చేశారో తెలుసన్నారు. పింఛన్‌ను రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు ఒకేసారి పెంచామని.. దేశంలో ఇంత పెద్ద ఎత్తున పింఛన్ ఇచ్చే ప్రభుత్వం ఎక్కడ ఉందో చూపించు అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. జగన్ నీ భూ చట్టాలను రద్దు చేశాం. నీ హయంలో ఎన్ని లక్షల ఎకరాలు అక్రమాలు చేశారో.. ఇప్పుడు బయటికి వస్తున్నాయి' అని తెలిపారు. రాయలసీమను అభివృద్ధి చేసింది చంద్రబాబు నాయుడు అని చెప్పుకొచ్చారు. కడపలో స్టీల్ ప÷-లాంట్ నిర్మాణం ప్రారంభం కానుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు ధ్వంసం చేశారని మండిపడ్డారు. అమ్మ ఒడి పథకం ద్వారా ఎంత మందికి ఇచ్చావు జగన్ అంటూ ప్రశ్నించారు. తాము తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ల్యాండ్, వైన్, మైన్‌లో అక్రమాలు చేశారంటూ మంత్రి సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళితులను జగన్ దగా చేసిన చరిత్రను ప్రజలు ఎవరూ మర్చిపోలేరని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. కుట్ర పూరిత రాజకీయాలను ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు.

## తుని రైలు దగ్గం కేసులో సర్కార్ కక్షసాధింపు చర్య

### కావాలనే హైకోర్టుకు వెళ్లే యోచన
### కాపులంటే చంద్రబాబుకు పడదు: అంబటి

అమరావతి,జూన్ 3(సాక్ష్యం): 2014 - 19 మధ్య కాలంలో జరిగిన తుని రైలు దగ్ధం కేసులో కాపు నేత ముద్రగడ పద్మనాధం సహా మరో 40 మందిపై అప్పట్లో కేసు నమోదైందని.. ఆ తర్వాత సరైన సాక్ష్యాలు లేకపోవటంతో కోర్టు కొట్టివేసిందని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు.. అప్పటి ఘటనపై తాజాగా ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లాలనుకుందని చెప్పారు.. సీఎం చంద్రబాబుకు కాపులు అంటే ఎందుకంత కోపం..? అని ప్రశ్నించారు. కాపులను బీసీల్లోకి చేరుస్తామని మ్యానిఫెస్టోలో పెట్టిన చంద్రబాబు.. ఇప్పుడు ఈ అంశంపై పట్టించుకోవడం లేదన్నారు. కాపులను బీసీల్లో చేర్చాలను ముద్రగడ పద్మనాభం నిరసనలకు ఆందోళన చేపట్టారని.. తునిలో భారీ బహిరంగ సభ జరిగిందన్నారు.. సభ తర్వాత రైల్వే ట్రాక్ పై రత్నాచల్ ఎక్స్ ప్రెస్ తగులబడిందని వెల్లడించారు. రైలును కాపులే తగులబెట్టారని అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు..ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులపై కేసులు పెట్టి వేధించారని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.. అప్పట్లో తాను, దాసరి నారాయణరావు, చిరంజీవి, బొత్స వంటి కాపు నేతలు హైదరాబాద్ లో సమావేశమయ్యామన్నారు.. వంగవీటి రంగాను కోల్పోయినట్లు- ముద్రగడను కోల్పోకూడదని గట్టిగా తీర్మానించుకున్నట్లు- తెలిపారు.. చంద్రబాబు ముద్రగడపై కక్షయ కట్టి కేసులు పెట్టారని.. నిరసన కార్యక్రమాలపై పెద్ద ఎత్తున కేసులు పెట్టారన్నారు.. జగన్ సీఎం అయిన తర్వాత కాపు ఉద్యమకారుల మీద పెట్టిన కేసులు మొత్తం తీసివేయించారని చెప్పారు.. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఆ కేసుపై అప్పీలు చేయాలని జీవో ఇచ్చినట్లు తెలిపారు. కొట్టివేసిన కేసులు తిరగతోడాలని చూడటం దుర్మార్గమని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. కాపు ప్రజానీకంతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తాం.. ఇది అరాచకమైన కార్యక్రమమని గుర్తు చేస్తున్నాం.. చంద్రబాబు, హోంమంత్రికి తెలియకుండా ఆ అప్పీలు ఆపివేస్తూ జీవో ఇచ్చారా.. అలా వచ్చి ఉంటే వాళ్ళంత అసమర్ధులు మరొకరు ఉండరు.. ఎందుకు సంతకం పెట్టారు.. ఎందుకు వద్దన్నారు.. చంద్రబాబు బయటకు వచ్చి పొరపాటు- జరిగిందని ఒప్పుకోవాలి.. మేము 2వ తేదీ ఇచ్చిన జీవో పొరపాటు-న వచ్చింది.. కళ్ళు మూసుకున్నామని చెప్పాలి.. తనది డేగ కన్ను అని చెప్పుకునే చంద్రబాబు.. మీకు ఇది కనిపించలేదా.. కాపు సమాజానికి సమాధానం



చెప్పాలని చంద్రబాబును కోరుతున్నా.. చంద్రబాబు సమాధానం చెప్పకుంటే మా కార్యాచరణ రూపొందిస్తాం.. నీ ప్రభుత్వంలో జీవో ఎలా వచ్చిందో మీకే తెలియదా.. ఎలా వచ్చిందో ఎం-క్వై-÷-వరీ చేసే పరిస్థితికి దిగజారిపోయారా.. ఇవన్నీ డ్రామాలు.. లీకులు ఇచ్చి తూచ్ అనాలని చూస్తున్నారు.. అందరూ దొంగలు.. అన్నీ నాటకాలు.. వైసీపీ కాపులపై తీసేసిన కేసులు మళ్లీ పెట్టాలని చూస్తున్నారా.. ఇవాళ టీ-డీపీలో ఉన్న చాలామంది కాపులు తుని సభకు వచ్చారు.. కాపులను బీసీల్లో చేర్చటం మా సెంటిమెంట్.. ఏ పార్టీలో ఉన్నా కాపులందరితో మాట్లాడతాం.. చంద్రబాబు ఏమైనా చేస్తాడు.. కొట్టేసిన కేసులు మళ్లీ తిరగతోడతాడు.. అడ్డు అదుపు లేని అరాచక పాలన చేస్తుంది.. ట్రిపుల్ ఆర్ వ్యాఖ్యలని పెద్దగా సీరియస్ గా పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

## వైసీపీ నేతలకు తొలి వర్ధంతి శుభాకాంక్షలు

### మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా

అమరావతి,జూన 3(సాక్ష్యం): వైసీపీ నేతలకు వైసీపీ పార్టీ మొదటి వర్ధంతి శుభాకాంక్షలు అంటూ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు. జగన్ వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. జగన్ బ్రతుకే వెన్నుపోటుతో ప్రారంభించారన్నారు. కొండా సురేఖను జగన్ పట్టించుకోలేదని.. వెన్నుపోటు-దారుడుగా ప్రత్యేక స్థానం జగన్ కే సొంతం అని విమర్శించారు.. చెల్లిని, తల్లిని అధికారంలోకి రాగానే బయటకు గెంటేయడం వెన్నుపోటు కాదా? అని ప్రశ్నించారు. బుడమేరు ఏంటనేది కూడా తెలీకుండా అపహాస్యం పాలయ్యారని.. వైసీపీ బ్యానర్ వివాదం పై రామచంద్రాపురంలో కం÷-లపైంట్ ఇచ్చామన్నారు. సెక్షన్ 505, 504 ల గురించి తెలీదా... బ్యానర్ వెంటనే తీయకపోతే.. శిక్షకు గురౌతారని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ పథకాలు తీసేసి బడుగు బలహీన వర్గాల వెన్నుపోటు-దారుడు జగన్ కాదా కల్తీ మద్యాన్ని అందించి ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం నిజం కాదా అని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని.. శవ రాజకీయాలు, డైవర్షన్ పాలిటిక్స్ వైసీపీ కి వెన్నతో పెట్టిన విద్య అంటూ మంత్రి వాసం శెట్టి సుభాష్ ఆరోపించారు. లోకేష్ తో పది నిమిషాలు జగన్ డిబేట్ లో కూర్చోగలరా? డిబేట్ లో జగన్ కు ఉన్న నాలెడ్జ్ ఎంతో తేలిపోతుందన్నారు. విజయసాయి రెడ్డి వైసీపీ నుంచి వచ్చి అప్రూవర్ గా మారరని.. వైసీపీ ఇంఛార్జ్ లు, కార్యకర్తలకు అనవసరపు బ్యానర్లు పెట్టి శిక్షల పాలవ్వద్దని విన్నవించారు. భిక్షగాడి అవతారం ఎత్తి బాబ్బాబు అని అడుక్కుంటు-న్నారని.. జగన్ మానసిక స్థితి బాగోలేదన్నారు.. తుని రైలు ఘటనపై గత ప్రభుత్వ హయాంలో కులాల మధ్య కుంపటి పెట్టారని ఆరోపించారు.

## పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిల్ ప్రేమికునికి సన్మానం



కోదాడ జూన్ 3 (సాక్ష్యం) ప్రపంచ సైకిల్ దినోత్సవ సందర్భంగా కోదాడ వాసి ,సైకిల్ ప్రేమికుడు, ఇప్పటి వరకు 3,50,000 కిలోమీటర్లు సైకిల్ పై ప్రయాణించిన 71 సంవత్సరాల వ్యక్తి పెయింటర్ బాబుని కోదాడ యం యస్ విద్యా సంస్థల లో పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్ యస్ రావు లు మంగళవారం శాలువాతో సన్మానించారు. బాబుకు ఆర్థిక చేయూత అందించారు. సన్మాన గ్రహీత సైకిల్ ప్రేమికుడు బాబు మాట్లాడుతూ సైకిల్ తొక్కడం రోజుకి ఐదు నుంచి పది కిలోమీటర్లు సైకిల్ ప్రయాణం ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఒక్కళ్ళు సైకిల్ ప్రయాణంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండొచ్చని అన్నారు. ఈ ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, తేజ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ పి.యాదగిరి రెడ్డి, కళాశాల సిబ్బంది జి. నాగేశ్వరరావు, బి .నాగేశ్వరరావు, జానీ మియా పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



కోదాడ జూన్ 3 (సాక్ష్యం) మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి కోదాడ స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సత్యనారాయణ ముందు మంగళవారం హాజరు పరచగా నలుగురికి జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానా మరొక వ్యక్తికి రూ.2వేల జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కోదాడ పట్టణ సీఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం... డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా పట్టుపడ్డారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తుల మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి ₹2,000 జరిమానాలతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. అదేవిధంగా కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ముగ్గురు వ్యక్తులు మద్యం చేయించి వాహనాలు నడుపుతున్న క్రమంలో వారిని పట్టుకొని కోర్టులో హాజరపరచగా ఇద్దరికీ రూ. 2 వేల జరిమానాలతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు మరొక వ్యక్తికి రూ. 2 వేల జరిమానా విధించినట్టు తెలియజేశారు.

## 14 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



అల్వాల్ సర్కిల్ జూన్ 3 (సాక్ష్యం న్యూస్) అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్లోని బ్యాంక్ కాలనీలో 14 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను, అశోక్ నగర్ లో 10 లక్షల రూపాయలతో నిర్మించిన మహిళ భవనాన్ని వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ తో కలిసి ప్రారంభించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేను, కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది జ్యోతి హర్ష ఆధ్వర్యంలో ఓయులో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 3 ...మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని హరీష్ అన్న వీర అభిమాని అడ్వకేట్ జ్యోతి అర్ష ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో కేక్ కట్ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతు హరీష్ రావు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్రపోషించారాని తెలంగాణ సాధన కోసం తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడారు సాధించిన తెలంగాణలో ఇరిగేషన్ మంత్రిగా దేశానికే ఆదర్శమైన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కీలక భూమిక పోషించి బంగారు తెలంగాణ నిర్మాణానికి బాటలు వేశారు అలాగే ఆరోగ్యశాఖ మంత్రిగా పేద ప్రజల మన్నలను పొందారని పేర్కొన్నారు. నిత్యం ప్రజా సేవలో ఉంటూ పని రాక్షసుడుగా పేరు పొందారు ప్రస్తుతం ప్రతిపక్షంలో నిత్యం ప్రజాసమస్యలపై కాంగ్రెస్ కుట్రలపై అడుగడుగునా ప్రజాపక్షమై పోరాడుతున్న యోధుడు హరీష్ రావు అని జ్యోతి హరీష్ రావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి కాటం టిఎస్ యు స్టేట్ ప్రెసిడెంట్ నల్లగొండ అంజి, మురళి, పెద్ద రమేష్, శిగవెంకటేష్, శశిపాల్, నాగేందర్, అవినాష్, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర నాయకులు దివంగత అంపాల పద్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 3 కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాచారం డివిజన్ లో ఇటీవల మరణించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, సీనియర్ నాయకులు దివంగత అంపాలా పద్మారెడ్డి కుటుంబ సభ్యులను రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పరామర్శించారు. పద్మారెడ్డి తో ఉన్న అనుబంధము గుర్తు చేసుకోవడం జరిగింది, అదేవిదంగా పద్మారెడ్డి, కప్రా మున్సిపల్ అధ్యక్షులు గా ఉన్నప్పుడు చాలా గొప్పగా పనిచేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్, జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ రాగిరి మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మల్కా ప్రకాష్, రవికాంత్ నాయుడు, దయానంద్ గౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, భూపాతి యాదవ్, కిరణ్ కుమార్, వీరప్రతాప్ రెడ్డి, బాల కృష్ణ, ఆనంద కుమార్, వర లక్ష్మి, మహేష్, కృష్ణ గౌడ్, శేఖర్, శ్రీనివాస్ యాదవ్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.



## జన్మదినం సందర్భంగా డ్రై ఫ్రూట్స్ అందజేత



కోదాడ జూన్ 3 (సాక్ష్యం) లండన్ లో ఉంటున్న నకిరికంటి సత్య కిరణ్ అర్చన దంపతుల ముద్దుల కుమారుడు నకిరికంటి ఆగస్య జన్మదిన సందర్భంగా మంగళవారం కోదాడ లోని శ్రీ లక్ష్మీ వాసు సూపర్ మార్కెట్లో పనిచేస్తున్న సిబ్బంది కి భారత్ వెల్ఫేర్ అసోసియేషన్,కోదాడ ప్రధాన కార్యదర్శి సేకు శ్రీనివాసరావు ద్వారా ఆరోగ్యానికి మేలు చేసే డ్రై ఫ్రూట్స్ అందించారు..ఈ సందర్భంగా యస్ యస్ రావు మాట్లాడుతూ ఆగస్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి,తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్,లీల,నాగమణి, రేష్మ, కుమారి,చిన్నారి హజ్రా లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇల్లు



కోదాడ జూన్ 3 )సాక్ష్యం) కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సొంత ఇంటి కల నేరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం గుడిబండ గ్రామంలో షేక్ మీరా రఫీకి మంజూరైన ఇందిరమ్మ ఇంటి శంకుస్థాపనలో పాల్గొని మాట్లాడారు. గుడిబండ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రఫీ, సూరయ్య పరిమి శీను , సీతారాములు బాబుమియా తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్తు ప్రవేశాలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 3 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో దోస్తు రెండవ విడతఅడ్మిషన్లు ప్రారంభమైనాయని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ , అధ్యాపక బృందం పరిసర గ్రామాలలో పర్యటించి విద్యార్థులను , వారి తల్లిదండ్రులను కలిసి కళాశాలలో గల కోర్సుల వివరాల ను కళాశాల యొక్క వసతులను వివరించారు కళాశాలలో గల గ్రూపులు బిఎస్సి, ఎంపీసీ ,బీజేపీ, బి కం కంప్యూటర్ అప్లికేషన్ ,కోర్సులు గలవు అదే విధంగా టైలరింగ్ నేర్పబడును అని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ,టి జీవన్ కుమార్ తెలిపారు

## మున్నూరు కాపు లాలాపేట్ సంగం అదనపు ఫ్లోర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి

సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 3..లాలాపేట్ మున్నూరు కాపు సంఘం అదనపు ఫ్లోర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సంఘం ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు మున్నూరు కాపు సంఘం లాలాపేట్ అధ్యక్షుడు సి.ఆర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు. గర్ష మోహన్, మడ ప్రమోద్, చెల్మల రాజు, పొట్లచెరువు ముత్యాలు,ఆకుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని తట్టుకోలేకే వెన్నుపోటు దినం

### ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు

భీమవరం,జూన్3(సాక్ష్యం): మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలపై ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు కనిపించకూడదనే వైసీపీ నేతలు వెన్నుపోటు నం చేస్తున్నారని మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లాలో మంతెన రామరాజు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వెన్నుపోటు జగన్మోహన్‌రెడ్డి తాతా రాజారెడ్డి దగ్గర నుంచే ప్రారంభమైందని ఆరోపించారు. బీసీల దగ్గర నుంచి మైన్స్ రాజారెడ్డి లాక్కోవడం, బాబాయిని హత్య చేయడం అనే వెన్నుపోటు- అనరా అని ప్రశ్నించారు. బాబాయ్, చెల్లి, కుటు-ంబ సభ్యుల విషయంలో జగన్మోహన్‌రెడ్డి వెన్నుపోటు- పొడిచారని ఆరోపించారు. సంవత్సరం క్రితం ఆంధ్రప్రదేశ్‌లో దారుణమైన వాతావరణం ఉందని తెలిపారు. రెండున్నర సంవత్సరాల్లో రాష్ట్రంలో అభివృద్ధి చేసి చూపిస్తామని మంతెన రామరాజు పేర్కొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

### ఆర్డీవో సూర్యనారాయణ







కోదాడ జూన్ 3 (సాక్ష్యం) భూ భారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి అని ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం పరిశీలించి మాట్లాడారు. భూభారతి చట్టం లో ప్రభుత్వం అనేక వెసలుబాటు కల్పించింది అన్నారు. భూమి సమస్యలు ఆర్డిఓ తాసిల్దార్ సమక్షంలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. దరఖాస్తు రూపంలో ఇక్కడ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కచ్చితంగా ప్రతి ఒక్కరు రిసిప్ట్ తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వాజిద్ అలీ, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సీతారాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ హిమబిందు సుమన్ రెడ్డి, నారపురెడ్డి, కిరణ్, బండి కోటయ్య పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం: ఆర్డీవో

- రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- మెదక్ ఆర్డిఓ రమాదేవి



మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 3 జూన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. మంగళవారం హవేలీ ఘన్పూర్ మండలం లింగ్ సాన్ పల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును ఆర్డీవో రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని..ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. సదస్సులో కలెక్టర్ భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని స్పష్టం చేశారు.

## పీఎంజి యువసేన ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు



సాక్ష్యం న్యూస్, శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త మరియు మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణ గౌడ్. , బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మి నరసయ్య తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్ బాసంపల్లి పోచగౌడ్ ముయ్యడ్డి సింహం పంబాల సంతోష్ ముద్దగాళ్ల.బాలేష్ మరియు పెద్ద ఎత్తున పి ఎం జి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

- పెద్ద బాధ్యతను అప్పగించారు, బాధ్యతగా వ్యవరిస్తా, అందరికి సమన్వయంతో పనిచేస్తా






సాక్ష్యం న్యూస్ జూన్ 03 తొర్రూరు ప్రతినిధి పెద్దవంగర మండల కేంద్రంలోని రైతు వేదికలో, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుపేదలైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు పట్టాలు అందజేసి కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..ఇంత చిన్న వయసులో ఇందిరమ్మ ఇండ్లు, పేదలకు అందించే అవకాశం కల్పించిన నియోజకవర్గ ప్రజలకు, సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ పెద్ద బాధ్యతను అప్పగించారు, బాధ్యతగా వ్యవరిస్తా, అందరికి సమన్వయంతో పనిచేస్తా ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబానికి ఒక ఆశ్రయం. తలదాచుకునే చోటు కలగడం ద్వారా వారి జీవితం లో స్థిరత్వం కలుగుతుంది, ఇందిరమ్మ పథకం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ఇండ్ల స్థలాల పట్టాలు ఎంతో మంది పేదలకు భవిష్యత్తులో ఆర్థిక భద్రత కలిగించనున్నాయి అని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అవసరమైన వారందరికీ ఈ పథక ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పట్టాలు అందుకున్న లబ్దిదారులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. స్వంత ఇల్లు కలగాలని ఎదురుచూస్తున్న తమ కలను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, గ్రామస్థాయి నేతలు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృగశిర్ష కార్తె రాకముందే వర్షాలు

**- రోహిణిలో దంచి కొట్టే ఎండలకు ఉపాసమానం - అకాల వర్షాలకు రైతులు కుదేలు - పంట సీజన్లో వర్షాలు ఉన్నాయా లేదా అనే ప్రశ్నార్ధకంలో రైతులు**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 3 (సాక్ష్యం న్యూస్)** మృగశిర కార్తె ముందు వర్షాలు పడటం గత కొన్ని సంవత్సరాల నుండి తొలిసారి చూడడం జరిగిందని కొందరు రైతులు తెలుపుతున్నారు, రోహిణి కార్తెలో మే నెల లో దంచికొట్టే ఎండలకు దాదాపు 42: డిగ్రీలు నుండి 44: డిగ్రీలు వరకు ఉష్ణోగ్రత తో రైతులు తమ తమ పంట పొలంలో పనుల కోసం వెళ్లాలంటే ఎండలకు భయపడి ఉదయం లేదా సాయంత్రం వెళ్లేవారు అటు మేకల కాపరి గొర్ల కాపరి బర్ల కాపరి వడదెబ్బలకు గాయాల పాలయే వారు కొన్నిచోట్ల అకస్మాత్తుగా రోహిణి కార్తెలో అగ్నిగుండంలా తయారై ఎండలు కొట్టేది, అదేవిధంగా అకస్మాత్తుగా ఎండలకు విద్యుత్ సరఫరతో అక్కడక్కడ అగ్గితో ప్రమాదకరంగా మారేది అగ్గి రాజయి పశువుల మేతను దగ్ధమై రైతులు నష్టపోయేవారు కానీ ఇప్పుడు రోహిణి కార్తి రాకముందే వర్షాలు పడడంతో కొంత ఉపశమానం దొరికింది, కానీ అకాల వర్షాలకు కొంతమేర ఉన్న పంటలు రైతులు పండించిన పండించిన పంటలు అమ్మకముందే ఈ వర్షాలకు వరి ధాన్యాలు తడిచి ముద్దాయి నీటిపాలు అవుతున్నాయి అని రైతులు తమ తమ ఆవేదనతో కన్నీరు మున్నీరు అవుతున్నారు, దీనితో ఈ అకాల వర్షాలకు పంటలు భారీ శబ్దాలతో పిడుగుపాటు పడి వర్షంతో పాటు రాళ్లు పడడంతో మూగజీవుల సైతం మూగ జీవులు మృతి చెంది అపర నష్టం కలిగింది, కొందరు రైతులు ఈ వర్షాలకు వాతావరణం చల్లపడడంతో తమ తమ కార్దేట్లతో పాటు మరికొందరు ట్రాక్టర్ల ద్వారా ఇప్పటికే పంట పొలంలో చేన్లలో దుక్కులు మొదలయ్యాయి, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో వాయుగుండం ఏర్పడి ఎక్కడెక్కడ వర్షాలు పడడంతో ప్రస్తుతం రైతులు కొందరు తమ అరకలతోపాటు చాలామంది ట్రాక్టర్ల ద్వారా తమ పంట పొలాలను దున్నుకొని చదును చేసుకుంటున్నారు. ఈ జూన్ నెలలో మృగశిర కార్తె రానున్న నేపథ్యంలో కొందరు రైతులు అసలు పంట సీజన్లో వర్షాలు ఉన్నాయా..? లేదా అని ప్రశ్నార్ధకంలో ఉన్నారు, భారతదేశంలో మృగశిర కార్తెకు విశేష ప్రాధాన్యత ఉంది. రోహిణి కార్తెలో రాళ్లు పగిలే ఎండలతో సతమతమయ్యే జీవకోటికి ఈ కార్తెలో వచ్చే నైరుతి రుతుపవనాలతో వాతావరణం చల్లబడి ఉపశమనం కలుగుతుంది. ఈ కార్తెను రైతులు ఏరువాక సాగే కాలం అని కూడా అంటారు. ఏరువాక అంటే నాగటి చాలు.. ఈ కాలంలో రుతుపవనాలు విస్తరించి తొలకరి జల్లులు పడగానే పొలాలు దున్ని పంటలు వేయడం మొదలుపెడతారు. చంద్రుడు ఒక్కొక్క నక్షత్రం సమీపంలో 14 రోజుల పాటు ఉంటాడు. ఏ నక్షత్రం సమీపంలో ఉంటే.. ఆ కార్తెకు ఆ పేరు పెడతారు%ొ% అశ్వినితో ప్రారంభమై రేవతీతో ముగిసే వరకు మొత్తం ఇరవై ఏడు నక్షత్రాల పేర్లతో కార్తెలు ఉన్నాయి. ప్రస్తుతం మృగశిర నక్షత్రానికి చేరువలో చంద్రుడు ఉండటం వల్ల దీనికి మృగశిర కార్తె అనే పేరు వచ్చింది. ఈ కార్తిలో వర్షాలు పడితే రైతులు తమ పంట పొలంలో దుక్కులు దున్ని కొందరు సోయా తో పాటు పెసర మినుము కంది లాంటి పంటలతో పాటు బంగారు పంటలు పత్తి విత్తనాలు వేస్తారు, ఈ వర్షాలతో అక్కడక్కడ పచ్చడి మొలకలు మొలకెత్తడంతో పస్క రాజులు ఊరు పండుగ బోనాలు లాంటి పండుగలను ప్రారంభమవుతాయి దీనితో చెలి బోనాలు వేసి గ్రామ దేవతలకు గోదావరి నది జలాలను చెల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఈ కాలం మాకు సమృద్ధిగా వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి అరంగడు కష్టపడే రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని పాడి పశు పక్షి గోదా మూగజీవులతోపాటు రైతులు సుఖశాంతులతో ఉండాలని కోరుతూ అమ్మవార్లకు ప్రత్యేక నైవేద్యాన్ని అందించి గ్రామదేవతలకు పూజలు చేస్తూ ఉంటారు, రైతులకుఅనుగుణంగా ఉండాలని కోరుతూ ఇలాంటి ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా రైతులు పూజలు చేస్తారు,

**మృగశిర కార్తెను ఎలా జరుపుకోవాలి..?**

మృగశిర కార్తె మొదటి రోజును దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మృగశిర , మృగం , మిరుగు , మిర్గం పేర్లతో వ్యవహరిస్తారు. ఈ రోజున ప్రజలు బెల్లంలో ఇంగువను కలుపుకుని సేవిస్తారు. ఇంగువ శరీరంలో ఉష్ణాన్ని ప్రేరేపించి.. వర్షాకాలంలో సోకే వ్యాధులను నియంత్రిస్తుందని పెద్దలు చెబుతారు. అలాగే మృగశిర కార్తె ప్రారంభం రోజున చేపలు / ఇతర మాంసాహారం తింటే వ్యాధులు దరిచేరవని ప్రజల విశ్వాసం..

**పురాణ ప్రాశస్త్యం:**

వైశంపాయనుడు మృగశిర కార్తె రోజునే తన శిష్యుడైన యాజ్ఞవల్క్యునికి తైత్తిరీయోపనిషత్తును బోధించాడని అంటారు. ఈ ఉపనిషత్తు వర్షాధిపతి అయిన వరుణదేవుని ప్రార్ధనతోనే ప్రారంభం అవుతుంది. ఈ కార్తె ప్రాధాన్యత మనకు భగవద్గీతలోనూ కనిపిస్తుంది.. తొలకరి జల్లుల అనంతరం ధరణి నుంచి ఉద్భవించి వ్యాపించే పరిమళాన్ని తానేనని వివరిస్తాడు శ్రీకృష్ణుడు. ఈ సమయంలో వాతావరణ ఆహ్లాదకరంగా ఉండి మానవునిలో ఓజస్సు , తేజస్సు మృగశిర కార్తె అనంతరం అధికం అవుతాయని జీవకుడనే ప్రాచీన వైద్యుడు.. తన గ్రంథాల్లో వివరించాడు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ రోజున ఆధ్యాత్మిక చింతనతో గడిపి భగవంతుడి ఆశీర్వాదాలు పొందగలరు..

**చేప మందు పంపిణీ :**

అస్తమా బాధితులకు అందించే చేప మందును కూడా ప్రతీ ఏడాది ఇదే రోజున బత్తిన సోదరులు పంపిణీ చేస్తూ వస్తున్నారు. వీరి పూర్వికులకు 1845లో ఓ మునీశ్వరుడు అస్తమా మరియు ఇతర శ్వాస సంబంధిత రోగాల నివారణకు ఔషధ గుణాలు కలిగిన ప్రసాదాన్ని తయారుచేసే రహస్యం భోదించారు.. అది ప్రతి సంవత్సరం మృగశిర కార్తీ రోజునే రోగులకు ఇవ్వాలని ఆ రుషి తెలిపారట. నాటి నుంచి నేటి వరకు 177 సంవత్సరాల నుంచి నిరాంతరాయంగా ఈ చేప మందు పంపిణీ జరుగుతూ వస్తోంది. దీనిని తీసుకోవడానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ , విదేశాల నుంచి అస్తమా రోగులు హైదరాబాద్ మా నగరానికి తరలి వస్తుంటారు,

## రైతు వేదికలో వరి విత్తనాల పంపిణీ కార్యక్రమము

- ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే.. యశస్విని రెడ్డి



**సాక్ష్యం న్యూస్ జూన్ 03 తొర్రూరు ప్రతినిధి** పెద్దవంగర మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఇటీవల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అందిస్తున్న ఫౌండేషన్ వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి స్వయంగా రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల అభ్యున్నతికే రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కోసం ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల ఫౌండేషన్ వరి విత్తనాలు రైతులకు ఉచితంగా అందించడం ద్వారా భవిష్యత్తులో అధిక దిగుబడి సాధించేందుకు ఇది దోహదపడుతుంది అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనల ద్వారా అభివృద్ధి చేసిన ఈ విత్తనాలు, కేవలం పంట దిగుబడిని పెంచడమే కాకుండా, రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మన పాలకుర్తి నియోజకవర్గం రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి మద్దతు అవసరమైనా, అందించేందుకు నేను ప్రతిస్పందిస్తాను. రైతు సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యం. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్య రైతుల బలోపేతానికి ఉద్దేశించిందే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారి, రైతు సమాఖ్య నాయకులు, పార్టీ ముఖ్యనాయకులు, మరియు అనేక మంది రైతులు పాల్గొన్నారు. విత్తనాల పంపిణీ అనంతరం, అధికారులు విత్తనాల వాడక విధానం మరియు పంటల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు.

## అర్హులైన పేద లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

- పాలకుర్తి నియోజక వర్గ శాసన సభ్యురాలు: యశస్విని రెడ్డి





**సాక్ష్యం న్యూస్ జూన్ 03 తొర్రూరు ప్రతినిధి** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాలకుర్తి మండలానికి చెందిన పలు గ్రామాల పేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు న్యాయం జరుగుతోంది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం అని పేర్కొన్నారు. పేదల జీవితాల్లో సుస్థిరత తీసుకురావడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఇందిరమ్మ పథకం ద్వారా పేదల ఇంటి కల నెరవేరుతోందని పేర్కొన్న ఎమ్మెల్యే, ఇల్లు కేవలం నివాస స్థలం మాత్రమే కాదు, అది ఒక కుటుంబానికి భద్రత, గౌరవం, భవిష్యత్తు ప్రతి లబ్ధిదారుని జీవితంలో ఇది కొత్త ప్రారంభం అవుతుంది, అని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

## జగన్ పహల్గాం తీవ్రవాదులకంటే ప్రమాదకరం

వైసిపి ప్రభుత్వాన్ని జూన్ 4 న ప్రజలు సమాధి చేశారు

టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ విమర్శ



**విజయవాడ,జూన్ 3(సాక్ష్యం):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాలో రాష్ట్రంలో అనేక మార్పులు వచ్చాయని టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గత ఐదేళ్లు ఫ్యాక్షన్ మెంటాలిటీ- కగిన వ్యక్తి రాష్ట్రాన్ని పాంచారని.. వైసీపీ హయాంలో రాష్ట్రంలో అరరాచక,విధ్వంస పూరిత పాలన సాగిందన్నారు. జగన్ ప్రభుత్వానికి జూన్ 4 న రాష్ట్ర ప్రజలు సమాధి చేశారని చెప్పారు. వైసీపీ వెన్నుపోటు దినం చేయటం కన్నా సంవత్సరీకం చేసుకోవాలని.. జగన్ లాంటి దౌర్భాగ్య పాలనను చూసి ప్రజలు గత యేడా జూన్ 4 న పిండం పెట్టారన్నారు. జగన్ వెన్నుపోటుకు ప్రతిరూపం.. సీఎంగా ఉంటూ పులివెందులకు త్రాగునీరు ఇవ్వలేని వెన్నుపోటుదారుడు జగన్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎత్తుకుని పెంచిన బాబాయిన హత్య చేయించిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. బాబాయి వివేకా కుటుంబానికి వెన్నుపోటు పొడిచినవాడు జగన్ అని వ్యాఖ్యానించారు. ఆస్తి కోసం తల్లికి చెల్లికి వెన్నుపోటు పొడిచారన్నారు. జగన్ పహల్గాం తీవ్రవాదులకంటే ప్రమాదకరమైన వ్యక్తి.. డబ్బుకోసం అధికారం కోసం ఎంతటి దారుణాని-కై-నా ఒడుగడతాడు. అరకు ఏజెన్సీలో కాఫీ తోటలు నరికి గంజాయి పండించిన ఘనత జగన్ . తెనాలిలో గంజాయి ముఠాలను పోలీసులు కట్టడి చేస్తే అదికూడా జగన్ రాజకీయం చేయాలని చూస్తున్నాడు. గంజాయి ముఠా సభ్యులను,రౌడీ షీటర్ల ను పరామర్శించటానికి జగన్ వెళ్తున్నాడు అంటే ప్రజలు ఆయన మనస్తత్వం అర్థం చేసుకోవచ్చు. జగన్ అసలు రాజకీయ నాయకుడేనా? ప్రజాస్వామ్యంలో జగన్ లాంటి వ్యక్తి రాజకీయాలు చేయటానికి అర్హుడా అని అడుగుతున్నా... రేపు వైసీపీ ప్రథమ వర్ధంతి.. రాష్ట్ర ప్రజలకి జగన్ ధరిద్రం వన రోజు.. అన్ని స్కాం లకు తాడేప్ల ప్యాలస్ అడ్డాగా కనిపిస్తుంది.. త్వరలో జగన్ అరెస్టు అవ్వటం ఖాయం. అని ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యాఖ్యానించారు.

## నేడు ఏపి కేబినేట్ భేటీ

అమరావతి నిర్మాణంపై ప్రధానంగా చర్చ

మరో 40 వేల ఎకరాల భూ సేకరణపైనా దృష్టి

**అమరావతి,జూన్ 3(సాక్ష్యం):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ కానుం. బుధవారం ఉదయం 11. 00 గంటలకు వెలగపూడిలోని సచివాలయంలో ఈ సమావేశం జరగనుం. ఈ భేటీలో రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించనున్నారు. అలాగే అమరావతిలో నిర్మించే జీఏడీ టవర్ టెండర్లకు కేబినెట్ అమోదం తెలపనుం. ఇక హెచ్వోడీ నాలుగు టవర్ల టెండర్లకు సైతం కేబినెట్ అమోెంచనుందని తెలుస్తుం. మరోవైపు రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో దశలో 44 వేల ఎకరాల భూమి సేకరించే అంశాన్ని సైతం ఈ సమావేశంలో చర్చించి.. ఆమోంచే అవకాశమున్నట్లు సమాచారం. అలాగే అమరావతిలో 5 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి కేబినెట్ అమోదం తెలపనుం. 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ కాంపెక్స్, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీ హబ్ నిర్మాణం చేపట్టనున్నట్లు- తెలుస్తోం. వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు సంబంంచి అమోదం తెలపనుం. ఇక తల్లికి వందనంపై కేబినెట్లో చర్చించే అవకాశం ఉం. అదే విధంగా కూటమి సర్కార్ ఏడా పాలనపై ప్రత్యేక చర్చ జరగనుం. జూన్ 21వ తేదీన వైజాగ్లో జరిగే అంతర్జాతీయ యోగా డేపై చర్చించనున్నారు. జూన్ 5వ తేదీన జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంపై చర్చించనున్నారు. ఇంకోవైపు 48వ సీఆర్డీఏ సమావేశం సోమవారం జరిగిం. ఈ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంంచిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అదీకాక రాజధాని అమరావతికి మరికొన్ని వేల ఎకరాల భూమి అవసరమవుతుందని ప్రభుత్వం భావిస్తుం. ఆ క్రమంలో ఆ సేకరణకు సంబంంచిన అంశాలు ఈ కేబినెట్ భేటీ-లో ఒక కొలిక్కి వచ్చే అవకాశముందని తెలుస్తోం.

### బుగ్గమఠం భూములపై ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ,జూన్ 3(సాక్ష్యం):** బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. బుగ్గమఠం భూముల అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాఖలు చేసిన పిటిషన్ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజరు కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన వ్సభ్య ధర్మాసనం విచారించిం. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీ-సులు జారీ చేసిం. వారం రోజుల్లోగా పెద్దిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్పై సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించిం. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ పై వారం రోజుల్లోగా పిటిషనర్ రిజయిండర్ దాఖలు చేయాలని ధర్మాసనం గడువు ఇచ్చిం. అప్పటివరకు భూములపై యధాతథ స్థితి కొనసాగించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసిం.

## కాకాణి పోలీస్ కస్టడీపై ముగిసిన వాదనలు

5న తీర్పు వెలువరించనున్న కోర్టు

**నెల్లూరు,జూన్ 3(సాక్ష్యం):** క్వార్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీస్ కస్టడీ పిటిషన్పై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. కస్టడీ పిటిషన్, అలాగే బెయిల్ పిటిషన్పై ఈనెల 5న గురువారం న్యాయస్థానం తీర్పు వెలువరించనుంది. కాకాణిని కస్టడీలోకి తీసుకుంటే కేసులో పూర్తి వివరాలు తెలుస్తాయని డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ తెలిపారు. కేసులో ముద్దాయిలు ఇచ్చిన సమాచారం మేరకు కాకాణిని కస్టడీకి తీసుకుంటే లోతైన సమాచారం సేకరించవచ్చన్నారు. కోర్టులో ఇరుపక్షాల వాదనలు న్యాయమూర్తి విన్నారని... పోలీస్ కస్టడీకి ఇస్తారన్న నమ్మకం ఉందని డీఎస్పీ శ్రీనివాస్ చెప్పారు. క్వార్ట్జ్ స్కాంలో 14 రోజుల పాటు- రిమాండ్ విధించడంతో కాకాణి నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తరపు న్యాయవాదులు బెయిల్ కావాలంటూ ఈరోజు ఐదో అదనపు జిల్లా మెజిస్ట్రేట్ కోర్టులో బెయిల్ పిటిషన్ వేశారు. ఈ కేసును న్యాయస్థానం ఈనెల 5కు వాయిదా వేసిం. అలాగే కాకాణిని కస్టడీలోకి తీసుకుని విచారించాల్సి అవసరం ఉందని, ఈ కేసులో ఇప్పటికే చాలా మంది నింతులు, సాక్షుల వద్ద నుంచి సమాచారాన్ని సేకరించామని, వీటిన్నింటిపై కాకాణిని విచారించాల్సి ఉందంటూ కస్టడీ కోరారు పోలీసులు. ఆ కస్టడీ పిటిషన్పై దాదాపు మూడు గంటల పాటు- ప్రభుత్వ న్యాయవాదులు, కాకాణి తరపు న్యాయవాదుల మధ్య వాదనలు జరిగాయి. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును ఈనెల 5కు వాయిదా వేసిం. కచ్చితంగా కాకాణిని కస్టడీకి ఇచ్చే అవకాశం ఉందని పోలీసుశాఖ అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాకాణికి కస్టడీకి తీసుకుంటేనే ఈ కేసులో పూర్తిస్థాయిలో విచారణ చేయగగే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. కాగా.. క్వార్జ్ అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగం కేసులో మాజీ మంత్రి కాకాణిని గత నెలలో బెంగళూరు సమీపంలో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కాకాణి ఏ4గా ఉన్నాయి. ఈ కేసు విచారణకు రావాలంటూ కాకాణికి పలుమార్లు పోలీసులు నోటీ-సులు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదు. కేసు నమోదైన తర్వాత తాను ఎక్కడికి పోనని.. నెల్లూరులోనే ఉంటానని, విచారణకు సహకరిస్తానని చెప్పిన ఆయన.. ఆ తరువాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అంతేకాకుండా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు, సుప్రీం కోర్టులో పిటిషన్లు వేసినప్పటికీ అక్కడ కూడా కాకాణికి ఎదురుదెబ్బే తగిలింది. దాదాపు 55 రోజులుగా పరారీలో ఉన్న కాకాణి ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు.

## త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్


పోర్టులు, ఎయిర్పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష

**అమరావతి,జూన్ 3(సాక్ష్యం):** త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్టు సిఎం చంద్రబాబునాయుడు చెప్పారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పోర్టులు, ఎయిర్పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాకి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్పోర్టుల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నట్టు- వివరించారు. హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తికాగా.. వచ్చే ఏడా నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. రామాయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటిదశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సీఎంకు తెలిపారు.




## కన్నీటి పర్యంతమైన విరాట్ కోహ్లీ

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజేతగా నిలిచింది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ.. తొలి టైటిల్‌ను ముద్దాడింది. మంగళవారం జరిగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ 6 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌ను ఓడించింది. ఈ విజయంతో విరాట్ కోహ్లీ కన్నీటి పర్యంతమయ్యాడు. జోష్ హాజెల్ వుడ్ ఆఖరి ఓవర్ పూర్తవ్వకముందే.. ఆర్‌సీబీ విజయం లాంఛనమవ్వగా.. కోహ్లీ చిన్నపిల్లాడిలా ఏడ్చాడు. ఆర్‌సీబీ విజయం ఖాయం కాగానే.. నేల కూలిన విరాట్.. కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.18 ఏళ్లుగా ఆర్‌సీబీకే ఆడుతున్న విరాట్ కోహ్లీ.. మూడు ఫైనల్స్(2009, 2011, 2016) తర్వాత తన కలను సాకారం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(35 బంతుల్లో 3 ఫోర్లతో 43) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మయాంక్ అగర్వాల్(24), రజత్ పటీదార్(26), లివింగ్ స్టోన్(25), జితేష్ శర్మ(24) పర్వాలేదనిపించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/40), కైల్ జెమీసన్(3/48) మూడేసి వికెట్లు తీయగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్, విజయ్ కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు.



# ఆర్‌సీబీదే టైటిల్

- 18 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెర
- ఐపీఎల్ 2025 సీజన్ విజేతగా ఆర్‌సీబీ
- తొలి ఐపీఎల్ టైటిల్‌ను అందుకున్న రాయల్స్
- ఫైనల్లో సమష్టిగా రాణించిన జట్టు
- పంజాబ్ పై 6 పరుగుల తేడాతో గెలుపు
- విజయంతో కన్నీటి పర్యంతమైన కోహ్లీ



ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజేతగా నిలిచింది. పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ 6 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో 18 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించింది. గత 18 ఏళ్లుగా ఊరించిన టైటిల్‌ను అసాధారణ ప్రదర్శనతో ముద్దాడింది. విరాట్ కోహ్లీ ఎట్టకేలకు తన తొలి ఐపీఎల్ టైటిల్‌ను అందుకున్నాడు. ఈ విజయంతో కోహ్లీ కన్నీటి పర్యంతమయ్యాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(35 బంతుల్లో 3 ఫోర్లతో 43) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మయాంక్ అగర్వాల్(24), రజత్ పటీదార్(26), లివింగ్ స్టోన్(25), జితేష్ శర్మ(24) పర్వాలేదనిపించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/40), కైల్ జెమీసన్(3/48) మూడేసి వికెట్లు తీయగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్, విజయ్ కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు.అనంతరం 20 ఓవర్లలో పంజాబ్ 7 వికెట్లకు 184 పరుగులే చేసి ఓటమిపాలైంది. శశాంక్ సింగ్(29 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్(2/38), కృనాల్ పాండ్యా(2/17) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్, రొమారియో షెపర్డ్ తలో వికెట్ తీసారు.191 పరుగుల లక్ష్యఛేధనలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య(24), ప్రభ్‌సిమ్రాన్ సింగ్(26) శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 43 పరుగుల జోడించారు. ఈ జోడీని హాజెల్ వుడ్ విడదీసాడు. ప్రియాన్ష్ ఆర్య ఇచ్చిన క్యాచ్‌ను ఫిల్ సాల్ట్ బౌండరీ లైన్‌పై అద్భుతంగా అందుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన జోష్ ఇంగ్లీస్ దూకుడుగా ఆడాడు. దాంతో పవర్ ప్లేలో పంజాబ్ కింగ్స్ వికెట్ నష్టానికి 52 పరుగులు చేసింది. దూకుడుగా ఆడుతున్న ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌ను కృనాల్ పాండ్యా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్(1)ను రొమారియో షెపర్డ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.ఆ తర్వాత వచ్చిన నెహాల్ వధేరా జిడ్డుగా బ్యాటింగ్ చేయగా.. జోష్ ఇంగ్లీస్ దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. అతన్ని కృనాల్ పాండ్యా ఔట్ చేయగా.. నెహాల్ వధేరా(15)ను భువనేశ్వర్ కుమార్ పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన మార్కస్ స్టొయినీస్ భారీ సిక్సర్ బాది మరుసటి బంతికి క్యాచ్ ఔటయ్యాడు. అజ్మతుల్లా ఒమర్జాయ్(1)ను యశ్ దయాల్ ఔట్ చేయడంతో మ్యాచ్ ఆర్‌సీబీ వైపు మళ్లింది. చివర్లో శశాంక్ సింగ్ సిక్సర్, బౌండరీతో ఆశలు రెకెత్తించినా.. ఆఖరి ఓవర్‌ను హాజెల్ వుడ్ కట్టుదిట్టంగా వేసి విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. చివరి ఓవర్‌లో శశాంక్ సింగ్ మూడు సిక్స్‌లు, ఓ బౌండరీ బాదినా పంజాబ్‌కు విజయం దక్కలేదు. అంతకుముందు ఆర్‌సీబీ 191 పరుగుల పోరాడే లక్ష్యాన్ని నమోదు చేసింది. విరాట్ కోహ్లీ(35 బంతుల్లో 3 ఫోర్లతో 43) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. మయాంక్ అగర్వాల్(24), రజత్ పటీదార్(26), లివింగ్ స్టోన్(25), జితేష్ శర్మ(24) పర్వాలేదనిపించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/40), కైల్ జెమీసన్(3/48) మూడేసి వికెట్లతో నిప్పులు చెరగగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్, విజయ్ కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌సీబీకి ఆశించిన శుభారంభం దక్కలేదు. వరుస విరామాల్లో ఆర్‌సీబీ వికెట్లు కోల్పోయింది. తొలి ఓవర్‌లోనే రెండు ఫోర్లు, సిక్స్‌తో దూకుడుగా ఇన్నింగ్స్ ప్రారంభించిన ఫిల్ సాల్ట్(16)ను కైల్ జెమీసన్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన మయాంక్ అగర్వాల్, విరాట్ కోహ్లీ ఆచితూచి ఆడారు. పవర్ ప్లేలో మయాంక్ అగర్వాల్ ఒక సిక్స్ , రెండు బౌండరీలు బాదగా.. కోహ్లీ ఒక బౌండరీ మాత్రమే కొట్టడంతో ఆర్‌సీబీ పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 55 పరుగులు చేసింది. పవర్ ప్లే ముగిసిన వెంటనే చాహల్‌ను రంగంలోకి దింపిన శ్రేయస్ అయ్యర్.. ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. క్రీజులో సెట్ అయిన మయాంక్ అగర్వాల్(24)ను చాహల్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు.క్రీజులోకి వచ్చిన రజత్ పటీదార్ భారీ సిక్సర్ బాదగా.. కోహ్లీ తనదైన శైలిలో క్విక్ సింగిల్స్, డబుల్స్ తీసాడు. క్రీజులో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని జెమీసన్ విడదీసాడు. భారీ సిక్సర్ బాదిన రజత్ పటీదార్‌ను ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. లివింగ్ స్టోన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన కోహ్లీ.. అనవసర షాట్‌తో వికెట్ పారేసుకున్నాడు. జితేశ్ శర్మ 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో దూకుడుగా ఆడగా.. లివింగ్ స్టోన్ ఓ భారీ సిక్సర్ కొట్టాడు. అతన్ని జెమీసన్ ఎల్బీ చేయగా.. జితేశ్ శర్మను విజయ్ కుమార్ వైశాఖ్ ఔట్ చేశాడు. ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న రొమారియా షెపర్డ్ ఓ భారీ సిక్సర్ కొట్టగా.. ఆఖరి ఓవర్‌లో అర్ష్‌దీప్ సింగ్ మూడు వికెట్లు తీసి మూమెంటమ్‌ను తమవైపు తిప్పుకున్నాడు.

## బెంగళూరు విజయం కోసం అభిమానుల పూజలు


2025 టైటిల్ మ్యాచ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ మధ్య జరగనుంది. నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియంలో జరిగే ఈ మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. రెండు జట్ల అభిమానులు తమ జట్ల విజయం కోసం ప్రార్థనలు చేస్తున్నారు. విరాట్ కోహ్లీ ఫొటోలకు పూజలు చేస్తున్న వీడియోలు, ఆయన ఫోటోను ఉంచి దేవుడిని ప్రార్థిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రేయస్ అయ్యర్ మీమ్ కూడా బాగా వైరల్ అవుతోంది.గురించి చెప్పాలంటే, మొదటి సీజన్ నుంచి ఆడుతున్న ఈ జట్టు నాలుగోసారి ఫైనల్‌కు చేరుకుంది, కానీ ఎప్పుడూ ట్రోఫీ గెలవలేదు. విరాట్ కోహ్లీ కూడా మొదటి సీజన్ నుంచి ఈ జట్టులోనే ఉన్నాడు. ఇతర జట్ల అభిమానులు %=జదీ%, విరాట్ అభిమానులను %ఖూ% టైటిల్ గెలవలేకపోవడం గురించి ఎక్కువగా ట్రోల్ చేస్తూ ఉంటారు. ఈరోజు %=జదీ% మళ్ళీ టైటిల్‌ను కోల్పోతే, ఈ జట్టు అభిమానుల గుండెలు మరోసారి ముక్కలు అవ్వడం ఖాయం. అయితే, మ్యాచ్ ముందు అందరూ ఉత్సాహంగా ఉన్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్ కరువు తొలగిపోవాలని దేవుడిని



ప్రార్థిస్తున్నారు.సోషల్ మీడియాలో ఒక అభిమాని వీడియో వైరల్ అవుతోంది, అందులో ఆయన విరాట్ కోహ్లీ ఫోటోను దేవుని చరణాల ముందు ఉంచి %=జదీ% విజయం కోసం ప్రార్థిస్తున్నాడు. మరో వీడియోలో, అనేక మంది విరాట్, %=జదీ% అభిమానులు కోహ్లీకి ప్రార్థిస్తున్నట్టు కనిపిస్తున్నారు.శ్రేయస్ అయ్యర్ గత సంవత్సరం %ఖఖ=%ని తన కెప్టెన్సీలో ఛాంపియన్ చేశాడు, ఈసారి 11 సంవత్సరాల తర్వాత పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు తీసుకువచ్చాడు. పంజాబ్ కింగ్స్ గెలిస్తే అది వారి మొదటి టైటిల్ అవుతుంది. దీనికి ముందు పంజాబ్ ఒకేసారి ఫైనల్‌కు చేరుకుంది. ఇంతలో శ్రేయస్ మీమ్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.

## అంబరాన్ని అంటిన ఐపీఎల్ ముగింపు వేడుకలు

భారతదేశపు దిగ్గజ సంగీతకారుడు శంకర్ మహదేవన్ దేశభక్తి గీతాలు పాడుతూ, భారత సైన్యానికి నీరాజనం పలికారు. నరేంద్ర మోడీ స్టేడియంలో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. శంకర్ మహదేవన్ కుమారులు శివం, సిద్ధార్థ్ మహదేవన్ కూడా ఆయనతో పాటు ఉన్నారు. ప్రొఫెషనల్ నృత్యకారులు 'త్రివర్ణ థీమ్' దుస్తులు ధరించి చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఆపరేషన్ సిందూర్ విజయంపై శంకర్ మహదేవన్, అతని బృందం గళమెత్తారు. శంకర్ మహదేవన్, అతని బృందాన్ని హర్ష భోగ్లే స్వాగతించారు. దీంతో ముగింపు వేడుక ప్రారంభమైంది. మహాదేవన్ సహా వేదికపై ఉన్న కళాకారులందరూ జై హింద్, భారత్ మాతా కీ జై నినాదాలు చేశారు. ఆయన భారత జాతీయ గీతం 'వందేమాతరం' పాడినప్పుడు, మైదానంలో ఉన్న వేలాది మంది ఆయనతో పాటు హమ్ చేశారు. దీని కారణంగా నరేంద్ర మోడీ స్టేడియం మొత్తం దేశభక్తిలో మునిగిపోయింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు %జం% పంజాబ్ కింగ్స్ %ఖూ% 2025 ఫైనల్‌కు ముందు ముగింపు వేడుకలో కళాకారులు దేశభక్తి గీతాలపై ప్రదర్శన ఇచ్చారు. కళాకారులు మొదట 'తేరి మిట్టి మే మిల్ జావా' పాటను ప్రదర్శించారు. దీని తర్వాత, వారు 'వతన్ పర్ సర్ కటనే సే నహీ దారేడ్', 'జై హెూ' తరువాత 'కహతే హై హమ్కో ప్యార్ సే ఇండియా వాలే' పాటలను అద్భుతంగా ప్రదర్శించారు. కళాకారులందరూ తెల్లటి దుస్తులు ధరించి, దానిపై త్రివర్ణ దుపట్టా ధరించారు. కళాకారుల అద్భుతమైన ప్రదర్శనను చూసి, స్టేడియంలో కూర్చున్న లక్షలాది మంది ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు. ఈ సమయంలో, వేలాది మంది ప్రేక్షకులు తమ చేతుల్లో త్రివర్ణ పతాకాన్ని ఊపుతూ ప్రదర్శన ఇచ్చారు.అత్యుత్తమ రెండు జట్లు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పంజాబ్ కింగ్స్ మధ్య ఈ రోజు టైటిల్ పోరు జరుగుతోంది. నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే ఈ మ్యాచ్‌లో ఒక జట్టు తమ తొలి ట్రోఫీని సొంతం చేసుకుంటుంది, మరో జట్టు నిరాశతో వెనుదిరిగక తప్పదు. శ్రేయస్ అయ్యర్ గత సంవత్సరం %ఖఖ=%ని ఛాంపియన్‌గా నిలిపిన తర్వాత, వరుసగా రెండోసారి ట్రోఫీని గెలుచుకోవాలని ఆశిస్తున్నారు. కీలకమైన మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నారు. పంజాబ్ కింగ్స్ రెండోసారి %ఖూ% ఫైనల్‌లో ఆడుతోంది. %=జదీ%కి ఇది నాలుగో ఫైనల్. రెండు జట్లు ఇప్పటివరకు %ఖూ% ట్రోఫీని గెలవలేదు, కానీ ఈరోజు ఒక జట్టు తమ కలను నెరవేర్చుకుంటుంది. శ్రేయస్ అయ్యర్ క్వాలిఫైయర్-2లోనూ మ్యాచ్ విజేత ఇన్నింగ్స్ ఆడారు, ముంబై ఇండియన్స్‌పై 87 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో ఆరో స్థానంలో, పంజాబ్ కింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన మొదటి బ్యాట్స్‌మన్. 16 ఇన్నింగ్స్‌లో 603 పరుగులు చేశారు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఒక మ్యాచ్‌లో 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు,



## అయ్యర్‌కు ఫ్యాన్స్ ఫన్నీ రిక్వెస్ట్

పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఈ సీజన్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. కెప్టెన్సీతోపాటు బ్యాటింగ్‌లోనూ నిలకడగా ఆడుతూ, పంజాబ్ ఫైనల్‌కు చేరడంలో కీలక పాత్ర పోషించాడు. దాదాపు 11ఏళ్ల తర్వాత పంజాబ్ టైటిల్ ఫైట్‌కు క్వాలిఫై అయ్యింది. దీంతో అయ్యర్‌ను పంజాబ్ ఫ్యాన్స్ ముద్దుగా 'సర్పంచ్ సాబ్' అంటూ పిలుచుకుంటున్నారు. ఈ క్రమంలో ఫ్రాంచైజీ ఓనర్ ప్రీతి జింటా కెప్టెన్ అయ్యర్‌తో సరదాగా ముచ్చటించారు. తనకు 'సర్పంచ్ సాబ్' అనే ట్యాగ్ ఎలా అనిపిస్తోందని అడిగారు. దీనికి అయ్యర్ ఏమన్నాడంటే?'ఈ ట్యాగ్ ఎలా వచ్చిందో నాకు అస్సలు ఐడియా లేదు. నేను పంజాబ్‌కు ఎంపికైనప్పుడు మేనేజ్‌మెంట్ 'సర్పంచ్ సాబ్' అంటూ సోషల్ మీడియా పోస్ట్ చేసింది. బహుశా అలానే ఈ ట్యాగ్ వచ్చిందనుకుంటా. ఇప్పుడు పంజాబ్‌లో ఎక్కడికి వెళ్లినా అభిమానులు నన్ను 'సర్పంచ్ సాబ్, ఓ ఫొటో తీసుకోవచ్చా' అంటూ అడుగుతున్నారు. రీసెంట్‌గా ప్రాక్టీస్ సెషన్ ముగించుకొని కారులో హోటల్‌కు వెళ్తున్నాం. దారిలో సిగ్నల్ పడడంతో వెయిట్ చేస్తున్నాం. అప్పుడే ఓ కారు వచ్చి మా పక్కన అందులో ఉన్న యువకులు నన్ను చూశారు. వెంటనే 'సర్పంచ్ సాబ్ ఈ ఏడాది గెలిపించు. ఇక్కడ ఒక రోడ్డుకు నీ పేరు పెట్టేస్తాం' అని అన్నారు' అని శ్రేయస్ రిప్లై ఇచ్చాడు. కాగా, గతేడాది జరిగిన వేలంలో అయ్యర్‌ను పంజాబ్ ఫ్రాంచైజీ రూ.26.75 కోట్ల భారీ ధరకు



కొనుగోలు చేసింది. ఇక సీజన్ ప్రారంభానికి ముందే అయ్యర్‌ను కెప్టెన్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించింది. అలా పంజాబ్‌లోకి వచ్చిన ఆయ్యర్ సీజన్ ప్రారంభం నుంచే అదరగొడుతున్నాడు. ఇప్పటివరకు 16 మ్యాచ్‌ల్లో 54 సగటుతో 603 పరుగులు చేశాడు. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.గత పంజాబ్ కింగ్స్ 17ఏళ్లుగా పంజాబ్ ఒక్కసారి కూడా ఛాంపియన్‌గా నిలవలేదు. ఈసారి టైటిల్‌కు ఒక్క అడుగు దూరంలో ఉంది. మంగళవారం అహ్మదాబాద్ వేదికగా ఆర్సీబీని ఫైనల్‌లో ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్‌లో నెగ్గితే పంజాబ్‌కు తొలి ఐపీఎల్ టైటిల్ సాధించిన కెప్టెన్‌గా అయ్యర్ రికార్డ్ సృష్టిస్తాడు.



## ఇప్పుడు నా దగ్గర బ్యాట్లు లేవు

2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ జర్నీ ముగిసింది. లీగ్ స్టేజ్‌లో గొప్పగా పుంజుకొని ప్లేఆఫ్స్‌కు వచ్చినా, క్వాలిఫయర్- 2లో నిష్క్రమించింది. దీంతో ఆటగాళ్లంతా తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ నేపథ్యంలో ముంబయి డ్రెస్సింగ్ రూమ్‌లో జరిగిన ఓ సరదా సన్నివేశాన్ని ముంబయి ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇందులో సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ మాటలు వైరల్ అవుతున్నాయి. తిరిగి వెళ్లిపోతున్న క్రమంలో ఆటగాళ్లంతా తమతమ జెర్సీలపై ఆటోగ్రాఫ్‌లు చేసుకుంటున్నారు. యంగ్ ప్లేయర్లు తమతమ బ్యాట్, జెర్సీలపై ప్రత్యేకంగా రోహిత్ సిగ్నేచర్ చేసి ఇచ్చాడు. ఈ క్రమంలో యువ ఆటగాళ్లు రోహిత్‌ను తన బ్యాట్ గిఫ్ట్‌గా ఇవ్వాల్సిందిగా కోరారు. తన వద్ద ఉన్న ఆరు బ్యాట్లు అప్పటికే ఇచ్చేశానని రోహిత్ ఫన్నీగా చెప్పాడు. 'ఇప్పుడు నా దగ్గర బ్యాట్లు లేవు. ఇప్పటికే మనోళ్లు ఆరు బ్యాట్లు తీసుకున్నారు' అని అన్నాడు. అలాగే తన బ్యాగ్ మొత్తం ఖాళీ అయ్యిందంటూ కెమెరాకు చూపించాడు. దీంతో రోహిత్ ఫన్నీ అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు.కాగా, ముంబయి క్వాలిఫయర్- 2 లో పంజాబ్‌తో ఓడిపోయింది. 5 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన టీమ్ ఫైనల్‌కు చేరుకుంటుందని ఫ్యాన్స్ ఆశించారు. జూన్ 1న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ 5 వికెట్ల తేడాతో గెలిచింది. ఈ విజయంతో ఫైనల్‌కు దూసుకెళ్లిన పంజాబ్, మంగళవారం ఆర్సీబీతో టైటిల్ ఫైట్‌లో పోరాడనుంది.

# అమ్మాయిల్లో నమ్మకాన్ని కలిగించే 'దేవిక అండ్ డానీ' వంటి వెబ్ సిరీస్ చేయటం నా అదృష్టంగా భావిస్తున్నాను

## హీరోయిన్ రీతూవర్మ – జూన్6 నుంచి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్

జియోహాట్‌స్టార్, డిస్నీ+ హాట్‌స్టార్ నుంచి జియో హాట్ స్టార్‌గా పున: నిర్మితమై ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు తిరుగులేని, బెస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తోన్న సంగతి తెలిసిందే.తాజాగా హాట్‌స్టార్ స్పెషల్స్‌లో భాగంగా, ఈ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'దేవిక అండ్ డానీ' అనే వెబ్ సిరీస్‌ను జూన్6 నుంచి అందిస్తుంది. ఈ వెబ్‌సిరీస్‌లో రీతూ వర్మ, సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, కోవై సరళ, సోనియా సింగ్, గోకరాజు రమణ, శివన్నారాయణ, వివా హర్ష, షణ్ముఖ్, అభినయ శ్రీ, మౌనికా రెడ్డి, ఈశ్వర్య వుల్లింగల తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. బి.కిషోర్ దర్శకత్వంలో సుధాకర్ చాగంటి దీన్ని నిర్మించారు. జూన్6 నుంచి ఈ సిరీస్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో…

హీరోయిన్ రీతూవర్మ మాట్లాడుతూ ''వెబ్ సిరీస్ చేయాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్నాను. ఔట్ ఆఫ్ ది బాక్స్ కాన్సెప్ట్ వస్తే చేద్దామనుకు న్నాను. ఆ సమయంలో 'దేవిక అండ్ డానీ' వంటి నిజాయతీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇలాంటి ఓ కథను నమ్మి ప్రొడ్యూస్ చేసిన మా సుధాకర్‌గారికి థాంక్స్. ఆయన మంచి సినిమాలను, సిరీస్‌లను అందించాలనే ఉద్దేశంతో జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌ను స్టార్ట్ చేశారు. ఇంకా ఇలాంటి సిరీస్‌లు, సినిమాలను ఎన్నింటినో చేయాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ కిషోర్‌గారు చాలా సరదాగా ఉండే వ్యక్తి. ఫోకస్‌గా ఉంటారు. వెంకట్ దిలీప్‌గారు మిస్టర్ పర్‌ఫెక్ట్. ఇప్పుడు స్క్రీన్‌పై చూస్తుంటే ఆయన ఎంత గొప్పగా ఆలోచించారో అర్థమవుతుంది. మా డానీ సూర్య ఎంతో హార్డ్ వర్కింగ్ పర్సన్. చాలా ఇన్‌వాల్వ్ అయ్యి నటించాడు. సుబ్బు పాత్రలో నటించిన శివ కందుకూరి తన పాత్రలో ఒదిగిపోయారు. సుబ్బరాజుగారు, కోవైసరళగారు సహా ఎంటైర్‌టీమ్‌కు థాంక్స్. నందిని ఎంతో హార్డ్ వర్క్ చేసింది. తనకు స్పెషల్ థాంక్స్. చాలా మంది అమ్మాయిలకు చుట్టు పక్కల ఉండేవాళ్లు నువ్వు ఇది చేయలేవు అని చెప్పి డిస్కరేజ్ చేస్తుంటారు. కానీ అలాంటి వారికి ఈ సిరీస్ ఓ నమ్మకాన్ని కలిగి స్తుంది. మా సిరీస్ 'దేవిక అండ్ డానీ' జూన్6 నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది'' అన్నారు.

సూర్యవశిష్ట్ మాట్లాడుతూ ''సాధారణంగా ఊర్లలో ఉండే అమ్మాయిలకు చాలా ఇబ్బందులుంటాయి. ఈ పని చేయాలని, ఆ పని చేయకూడదని అంటుంటారు. అలాంటివాళ్లు బయటకు వెళితే ఎలా మారుతారనే ఓ విషయాన్ని చక్కగా 'దేవిక అండ్ డానీ'లో చూపించారు. దేవిక అనే అమ్మాయి జీవితాన్ని డానీ, సుబ్బు లాంటి పాత్రలు ఎలా మార్చాయనేది కూడా ఇందులో చూడొచ్చు. తప్పకుండా ఈ సిరీస్ అందరికీ నచ్చుతుంది. నిర్మాత సుధాకర్ అరుదైన వ్యక్తి. మా డైరెక్టర్ కిషోర్‌గారు మా ఫ్యామిలీ మెంబర్‌లా మాతో కలిసిపోయారు. సినిమాటోగ్రాఫర్ దిలీప్‌గారి ఫ్రేమింగ్, లైటింగ్ సూపర్బ్. నందినిగారు బిహైండ్ ది సీన్స్ ఎంతో కష్టపడ్డారు. ఫ్రెష్ కంటెంట్‌ను అందిస్తోన్న జియో హాట్‌స్టార్‌కి థాంక్స్. రీతూవర్మ చాలా మంచి కోస్టార్. శివ కందుకూరి అయితే నా బ్రదర్‌లా మారిపోయారు. తను అద్భుతంగా నటించాడు. డానీ పాత్రలో చాలా షేడ్స్ ఉంటాయి. ఆడియెన్స్‌కు అన్నీ పాత్రలు చక్కగా కనెక్ట్ అవుతాయి'' అన్నారు.



శివ కందుకూరి మాట్లాడుతూ ''వెబ్ సిరీస్ అంటే సాధారణంగా ఎంత వల్గర్ ఉందనే దాని గురించి మనం మాట్లాడుతున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో 'దేవిక అండ్ డానీ' వంటి క్లీన్ స్క్రిప్ట్‌ను యాక్సెప్ట్ చేయటం గొప్ప విషయం. మంచి వేల్యూస్ ఉన్న స్క్రిప్ట్‌ను ఒప్పుకు న్నందుకు జియో హాట్‌స్టార్ వారికి ధన్యవాదాలు. మంచి కంటెంట్‌ను అందించటానికి వారు ముందుకొచ్చారు. మా నిర్మాత సుధాకర్‌గారికి థాంక్స్. సినిమాకు ఏమాత్రం తగ్గకుండా గొప్ప టెక్నికల్ వేల్యూస్‌తో సిరీస్‌ను రూపొందించారు. ఇందులో నేను సుబ్బు అనే పాత్రను పోషించాను. దేవిక అనే అమ్మాయి జీవితంలో వచ్చే ప్రతీ పాత్ర ఎలా ట్రావెల్ చేసిందో ఇందులో మనం చూడొచ్చు. సుబ్బు అనే ఫన్నీ పాత్రను చేయటాన్ని ఎంజాయ్ చేశాను. నాపై నమ్మకంతో నాకు ఇంత మంచి పాత్ర ఇచ్చిన మా డైరెక్టర్ కిషోర్‌గారికి థాంక్స్. మా అందరినీ ఇంత బాగా చూపించిన మా సినిమాటోగ్రాఫర్ వెంకట్ దిలీప్‌గారికి థాంక్స్. దేవిక పాత్రను రీతూవర్మ గొప్పగా చేసింది. ఆమె ఇంతకు ముందు చాలా మంచి పాత్రల్లో మనకు కనిపించింది. ఇప్పుడిది మరో మంచి పాత్ర అవుతుంది. సూర్యవశిష్ట్ చేసిన డానీ, తన పాత్రలోని వేరియేషన్స్‌ను చక్కగా చేశాడు. 'దేవిక అండ్ డానీ' జూన్ 6 నుంచి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అందరికీ ఈ సిరీస్ నచ్చుతుందనే నమ్మకం ఉంది'' అన్నారు.

నిర్మాత సుధాకర్ చాగంటి మాట్లాడుతూ '''దేవిక అండ్ డానీ' వంటి సిరీస్‌తో మీ ముందుకు రానుండటం ఎంతో ఆనందంగా ఉంది. ఇది ఏడు ఎపిసోడ్స్ ఉన్న సిరీస్. జియో హాట్‌స్టార్ వారు ఎంతగానో సపోర్ట్ చేశారు. జూన్6న స్ట్రీమింగ్ కానున్న ఈ సిరీస్‌ను ఎంతగానో ఎంజాయ్ చేస్తారు. ఎంటర్‌టైన్మెంట్, ఎమోషన్స్ సహా అన్నీ ఎలిమెంట్స్ ఉండే సిరీస్ ఇది. నందినిగారికి థాంక్స్. ఆమె ఎంతో సపోర్ట్ చేశారు. దర్శకుడు కిషోర్‌గారు సిరీస్‌ను చక్కగా తెరకెక్కించారు. వెంకట్‌గారు ఫెంటాస్టిక్ విజువల్స్ అందించారు. దీపక్‌రాజ్‌గారు కథ, డైలాగ్స్ ఇచ్చినందుకు ఆయనకు స్పెషల్ థాంక్స్. దేవిక పాత్రలో రీతూవర్మ అద్భుతంగా నటించారు. ఓ పల్లెటూరులో ఉండే ఓ అమ్మాయి ఎలా ఎదిగిందనే కథతో ఇది రూపొందింది. డానీ పాత్రలో సూర్య, సుబ్బు పాత్రలో శివ కందుకూరి చక్కగా నటించారు. అందరికీ థాంక్స్'' అన్నారు.

డైరెక్టర్ బి.కిషోర్ మాట్లాడుతూ '''శ్రీకారం' తర్వాత ఈ సిరీస్ చేయటం చాలా ఆనందంగా ఉంది. టీజర్, ట్రైలర్, ఇప్పుడు చూసిన రెండు ఎపిసోడ్స్ అందరికీ నచ్చే ఉంటుంది. దీపక్ రాజ్ అనే రైటర్ దగ్గర నుంచి ఈ ప్రయాణం ప్రారంభమైంది. తర్వాత ఈ జర్నీలో రీతూవర్మ, సూర్య, శివ కందుకూరి, సుబ్బరాజ్‌గారు అందరూ చక్కగా సపోర్ట్ చేశారు. సినిమాటోగ్రాఫర్ వెంకట్ దిలీప్‌గారు అద్భుతమైన విజువల్స్‌ను అందించారు. మ్యూజిక్ డైరెక్టర్ జై క్రిష్, ఎడిటర్ కార్తీక్ అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. నందినిగారు బిహైండ్ ది స్క్రీన్ అంతా తానై సపోర్ట్ చేశారు. మా నిర్మాత సుధాకర్‌గారు తన ప్రయాణాన్ని సిరీస్‌తో ప్రారంభించారు. ఇంకా ఎన్నో గొప్ప సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. 'దేవిక అండ్ డానీ' సిరీస్ చూసే ఆడియెన్స్ సమయం వృథా కాదు. ప్రతీ క్షణాన్ని ఎంజాయ్ చేస్తారు'' అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో మౌనిక, నందిని, సినిమాటోగ్రాఫర్ వెంకట్ సి.దిలీప్, మ్యూజిక్ డైరెక్టర్ జై క్రిష్, ఎడిటర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# 'షష్టిపూర్తి' టీమ్ ని అభినందించిన ఇళయరాజా

" మా 'షష్టిపూర్తి' చిత్రానికి ఇంత క్రేజు, గుర్తింపు లభించడానికి ప్రధాన కారణం ఇళయరాజా గారు. ఆయన ప్రోత్సాహాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను. ఇదే ఊపుతో 'మా ఆయి క్రియేషన్స్ బ్యానర్' లో మరిన్ని మంచి సినిమాలు తీస్తాను. హీరోగా, నిర్మాతగా చాలా వృద్ధి లోకి వస్తావని ఆయన నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఇంతకన్నా నాకేం కావాలి" అని సంబరపడి పోయారు రూపేష్.

నటకిరీటి డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేశ్, ఆకాంక్ష ప్రధాన పాత్రల్లో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్ పై రూపేశ్ నిర్మించిన చిత్రం 'షష్టిపూర్తి'. పవన్ ప్రభ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదలై, ప్రజాదరణ పొందుతోంది. ఇళయరాజా పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం ఉదయం చెన్నె వెళ్లి మరీ ఇళయరాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసింది 'షష్టిపూర్తి' బృందం. డా. రాజేంద్ర ప్రసాద్, ఇళయరాజా కు పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంలో డా. రాజేంద్ర ప్రసాద్ 'ఏప్రిల్ 1 విడుదల', ' ప్రేమించు పెళ్ళాడు' చిత్రాల్లోని పాటల్ని పాడితే, "బాగా పాడుతున్నావ్ ప్రసాద్ " అని మెచ్చుకున్నారు. ఇళయరాజా గంటసేపు రాజేంద్ర ప్రసాద్, రూపేష్, పవన్ ప్రభ, పాటల రచయిత చైతన్య ప్రసాద్, కెమెరామెన్ రామ్ తో ముచ్చటించి, 'షష్టిపూర్తి' లాంటి మంచి ప్రయత్నం చేసినందుకు అభినందించారు.



## క్వీన్ అనుష్క శెట్టి, విక్రమ్ ప్రభు, క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి, UV క్రియేషన్స్ ప్రజెంట్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'ఘాటి' జూలై 11న థియేట్రికల్ రిలీజ్



క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఘాటి' గ్లింప్స్ లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్ లో అందరినీ ఆశ్చర్యపరిచారు. అనుష్క పుట్టినరోజున విడుదలైన గ్లింప్స్ అద్భుతమైన స్పందన వచ్చింది. దీని తర్వాత, తమిళ స్టార్ విక్రమ్ ప్రభు ఇంటెన్స్ అవతార్ లో కనిపించిన క్యారెక్టర్ గ్లింప్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇది సినిమాపై ఉన్న బజ్‌ను మరింత పెంచింది. ఘాటిని UV క్రియేషన్స్ సమర్పిస్తుంది. రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మిస్తారు.ఈరోజు, మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ అప్‌డేట్ ఇచ్చారు. ఘాటి జూలై 11న రిలీజ్ కానుంది. మేకర్స్ త్వరలో ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేయనున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అనుష్క, విక్రమ్ ప్రభు నది గుండా సంచులు మోసుకుంటూ వెళుతున్న విజువల్స్ ఇంటెన్స్ జర్నీని సూచిస్తున్నాయి. 'ఘాటి' అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ సక్సెస్ ఫుల్ మూవీ 'వేదం'తర్వాత కలిసిన చేస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్. అనుష్క, UV క్రియేషన్స్‌తో నాలుగోసారి కలిసి వర్క్ చేయడం మరో విశేషం.ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తున్నారు. మనోజ్ రెడ్డి కాటసాని సినిమాటోగ్రఫీని అందిస్తుండగా, నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా, చాణక్య రెడ్డి తూరుపు, వెంకట్ ఎన్ స్వామి ఎడిటర్. సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారు. ఈ చిత్రం హై బడ్జెట్‌తో, అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది. ఘాటి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం , హిందీతో సహా పలు భాషల్లో విడుదల కానుంది.

# శేఖర్ కమ్ముల ప్యూర్ సోల్, కుబేర పై 2000% నమ్మకం ఉంది

## కుబేర స్టార్-స్టడెడ్ ఆడియో లాంచ్ ఈవెంట్‌లో హీరో ధనుష్
## –కుబేర ఆడియన్స్ కి ఖచ్చితంగా నచ్చుతుంది: హీరో నాగార్జున
## –ధనుష్ అద్భుతమైన వ్యక్తి. కుబేర బ్రిలియంట్ ఫిల్మ్: డైరెక్టర్ శేఖర్ కమ్ముల

ధనుష్-నాగార్జున హీరోలుగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు-తమిళ ద్విభాషా చిత్రం 'కుబేర' ఆడియో లాంచ్ చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమానులు, మీడియా, చిత్ర పరిశ్రమ నుండి ప్రముఖులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో హీరోలు ధనుష్, నాగార్జున, హీరోయిన్ రష్మిక మందన్న, దర్శకుడు శేఖర్ కమ్ముల, మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్, నిర్మాతలు సునీల్ నారంగ్, జాన్వి నారంగ్, భరత్ నారంగ్, సిమ్రాన్ నారంగ్, సినిమాటోగ్రాఫర్ నికేత్ బొమ్మి, ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, లిరిక్ రైటర్స్ వివేక, చంద్రబోస్, నంద కిషోర్ పాల్గొన్నారు. వారందరూ ఈ సినిమా గురించి తమ ఉత్సాహాన్ని పంచుకున్నారు.



హీరోయిన్ రష్మిక మందన్న మాట్లాడుతూ.. మీ ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. ఐ లవ్ యూ టూ. తన సినిమా వరల్డ్ లోకి నన్ను తీసుకొచ్చినందుకు శేఖర్ కమ్ముల గారికి కృతజ్ఞతలు. కుబేర నా కెరీర్ లో చాలా స్పెషల్ ఫిల్మ్. ధనుష్‌తో మళ్ళీ కలిసి పనిచేయాలని వుంది. ఈసారి పూర్తి స్థాయి రొమాంటిక్ చిత్రం చేయాలని వుంది' అన్నారు.

దేవి శ్రీ ప్రసాద్ మాట్లాడుతూ..ఈ చిత్రంలోని పాటలు, పోయిరా మామా, ట్రాన్స్ ఆఫ్ కుబేరా పట్ల అభిమానులకు చూపిన ప్రేమకు కృతజ్ఞతలు. కుట్టి నుండి వెంగై వరకు, ఇప్పుడు కుబేరా వరకు ధనుష్‌తో తన సంగీత ప్రయాణాన్ని కొనసాగిస్తూ, మరొక విజయవంతమైన సహకారం కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని'అన్నారు.

నిర్మాతలు పుష్కర్ రామ్మోహన్, సునీల్ నారంగ్ మాట్లాడుతూ..ఈ సినిమాకి అందరూ సపోర్ట్ చేశారు. ధనుష్ గారు అద్భుతమైన వ్యక్తి. నాగార్జున గారు ఇండియా మన్మథుడు. ఇలా అద్భుతమైన తారాగణం కలిసి చేసిన ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా మా టీం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. సినిమా జూన్ 20న చాలా గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నాము'అన్నారు.

దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ధనుష్ అద్భుతమైన వ్యక్తి, నటుడు, దర్శకుడు, నిర్మాత, గాయకుడు, గీత రచయిత, అరుదైన ఆల్ రౌండర్. కుబేరా ఒక అద్భుతమైన చిత్రం. ధనుష్, నాగార్జున గారి పెర్ఫార్మెన్స్ మెస్మరైజింగ్ గా వుంటుంది. కుబేర బ్రిలియంట్ ఫిల్మ్. ఆడియన్స్ కి చాలా న్యూ ఎక్స్ పీరియన్స్ వుంటుంది. మూవీ టీంకు హృదయ పూర్వక కృతజ్ఞతలు'తెలిపారు.

హీరో నాగార్జున మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. అడయార్‌లో పుట్టి, గిండి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకున్నాను. చెన్నై కుటుంబంలో వివాహం చేసుకుని, ఇక్కడే తన కెరీర్‌ను ప్రారంభించాను. చెన్నై ప్రేక్షకుల నుండి సంవత్సరాలుగా తనకు లభించిన ప్రేమకు కృతజ్ఞతలు. "కుబేర' ఆడియన్స్ కి ఖచ్చితంగా నచ్చుతుంది. శేఖర్ కమ్ముల గారు సినిమాని అద్భుతంగా తీశారు. ఈ సినిమా తర్వాత సూపర్‌స్టార్ రజనీకాంత్ కూలీ ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేయడానికి రెడీ వుంది'అన్నారు.

హీరో ధనుష్ మాట్లాడుతూ.. "ఓం నమః శివాయ". "ఇది కలికాలం, ద్వేషం, ప్రతికూలత, అసూయ వృద్ధి చెందే సమయం. చెడు మంచిపై విజయం సాధిస్తున్నట్లు అనిపిస్తుంది. శేఖర్ కమ్ముల గారు ప్యూర్ సోల్ వున్న వ్యక్తి. సినిమాకి ఎంతగానో సపోర్ట్ చేసిన నిర్మాతలు సునీల్, జాన్వి నారంగ్‌కు కృతజ్ఞతలు. తిరుపతి ఎండలో చెప్పులు లేకుండా, చిరిగిన బట్టలు ధరించి, బిచ్చగాడిని నటించిన విజవల్ వెరీ మెమరబుల్. ఆ అనుభవం జీవితంలోని ముఖ్యమైన సత్యాలను గుర్తు చేసింది, బనారస్‌లోని రాంఘూనా చిత్రీకరణ సమయంలో, చితుల మధ్య గడిపిన సమయంలో "దురాశ, డబ్బు, ప్రాపంచిక సుఖాలు – అవి ఏమీ శాశ్వతం కాదని అర్థమైయింది, "స్వచ్ఛమైన మనసు ముఖ్యం. కుబేర దానిని తెలియజేస్తుంది. ఈ చిత్రం చూపే ఇంపాక్ట్ గురించి నాకు 2000% నమ్మకం ఉంది' అన్నారు. అద్భుతమైన తారాగణం, టాప్ టెక్నికల్ టీం తో వస్తున్న కుబేర గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రం జూన్ 20న గ్రాండ్ గా విడుదల కానుంది.

# డిసెంబర్ 5న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్", ఈ నెల 16న టీజర్ విడుదల

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" రిలీజ్ డేట్ వచ్చేసింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న వరల్డ్ వైడ్




గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ఈ రోజు మేకర్స్ ప్రకటించారు. ఈ నెల 16న ఉదయం 10.52 నిమిషాలకు "రాజా సాబ్" టీజర్ విడుదల చేయబోతున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ అనౌన్స్ మెంట్ తో రెబెల్ ఫ్యాన్స్ తో పాటు మూవీ లవర్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ లో ప్రభాస్ డబ్బులతో నిండి ఉన్న గదిలో ఫెరోషియస్ గా కనిపించడం ఆసక్తి కలిగిస్తోంది. మరోవైపు "రాజా సాబ్" రిలీజ్ డేట్, టీజర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.

"రాజా సాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్ లో ఈ సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. "రాజా సాబ్" సినిమాతో ప్రేక్షకులకు ఎవర్ గ్రీన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నారు డైరెక్టర్ మారుతి.

# 5 సంవత్సరాలుగా నేను సేకరించిన పాటలు, ఆలోచనలు, స్వరాలన్నీ'సయ్యారా'లో ఉన్నాయి: మోహిత్ సూరి

యష్ రాజ్ ఫిల్మ్స్ (YRF) నిర్మాణంలో మోహిత్ సూరి తెరకెక్కించిన చిత్రం 'సయ్యారా'. YRF బ్యానర్ నుంచి వచ్చే ప్రేమ కథా చిత్రాలకు ఉండే ఫాలోయింగ్, క్రేజ్ అందరికీ తెలిసిందే. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగానే ఈ 'సయ్యారా' చిత్రాన్ని రూపొందించారు. అహాన్ పాండేను హిందీ చిత్ర పరిశ్రమకు ఈ చిత్రంతోనే హీరోగా పరిచయం చేయనున్నారు. రీసెంట్‌గా టీజర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. టీజర్ విడుదలైనప్పటి నుంచి 2025లో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదరుచూసే రొమాంటిక్ మూవీగా మారింది సైయారా. ఓ వైపు మోహిత్ సూరి, మరోవైపు యష్‌రాజ్ ఫిల్మ్స్ ..ఇద్దరూ అద్భుతమైన ప్రేమకథలను రూపొందించటంలో సుప్రసిద్ధులు. వీరిద్దరి కలయికలో ఇప్పుడు వస్తున్న ప్రేమకథా చిత్రం సైయారా కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. హీరోహీరోయిన్ మధ్య



కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. ఈరోజున యష్‌రాజ్ ఫిల్మ్స్'సయ్యారా' మూవీ నుంచి టైటిల్ ట్రాక్‌ను విడుదల చేసింది. ఐదేళ్ల నుంచి ఎంతో జాగ్రత్తగా సేకరించి, శ్రద్ధగా రూపొందించిన పాటలు, ఆలోచనలు, స్వరాలన్నీ ఈ సినిమాలో ఉన్నాయని డైరెక్టర్ మోహిత్ సూరి పేర్కొన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ''నాకు ఎంతో దగ్గరైన స్నేహితులకు మాత్రమే తెలిసిన విషయమ ేమంటే నేను కొత్త మ్యూజిక్ డైరెక్టర్స్, సింగర్స్‌ని కలవటానికి ఇష్టపడుతుంటాను. పుస్తకాలను ఎంతో ఇష్టంగా చదివేవాళ్లు పుస్తకాలను ఎలాగైతే సేకరిస్తారో నేను అలాగే పాటలను, స్వరాలను సేకరిస్తుంటాను. సయ్యారా సినిమా విషయానికి వస్తే నేను ఐదేళ్లుగా సేకరించిన పాటలు, ఆలోచనలు, స్వరాలన్నీ ఈ ఆల్బమ్‌లో ఉన్నాయి. మనసుని తాకేలా, సరికొత్త, ఆహ్లాదకరమైన ఆల్బమ్‌ను సయ్యారా సినిమాతో అందించాలనుకుంటున్నాను. కొత్తవారితో చేస్తున్న ఈ సినిమాలో పాటలన్నీ.. సరికొత్త రొమాంటిక్ ఆల్బమ్‌ను సిద్ధం చేయాలనుకుని చేసినవే. ఈ పాటలు నా హృదయానికెంతో దగ్గరైనవి. ప్రతీ పాట నాకెంతో ప్రత్యేకమైనది. ప్రమోషన్స్‌లో భాగంగా ముందుగా సయ్యారా టైటిల్ ట్రాక్‌ను విడుదల చేశాం. ఈ పాటలో ప్రేమ, ఆర్ద్రత, ఓ ఆత్మ ఉంటుంది. ఈ పాటతో నేను వెంటనే ప్రేమలో పడ్డాను. సయ్యారా టైటిల్ ట్రాక్‌తో పాటు ఫహీమ్ అబ్దుల్లా, అర్సలాన్ నిజామి అనే ఇద్దరు అత్యంత ప్రతిభావంతమైన భారతీయ సంగీత దర్శకులు, గాయకులను (కాశ్మీర్ నుండి) బాలీవుడ్‌కు పరిచయం చేయబోతున్నాం. ఈ ట్రాక్‌ను ప్రతిభాశాలి తనిష్క్ బాగ్చీ స్వరపరిచారు. ఫహీమ్, అర్సలాన్‌ను పరిచయం చేసినందుకు ఆయనకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇర్షాద్ కామిల్ ఈ పాటకు అందమైన సాహిత్యాన్ని అందించారు. సయ్యారా మొదటి పాటపై పని చేసిన వాళ్లంతా అద్భుతమైన ప్రతిభ కలిగిన కళాకారులు. మనం అందరికీ చాలా కాలం గుర్తుండిపోయే ఒక మధురమైన ప్రేమ పాట అందిస్తున్నామనే ఆశతో ఉన్నాం. 'సయ్యారా' చిత్రంతో హిందీ చిత్రసీమకు అహాన్ పాండే హీరోగా పరిచయం అవుతున్నారు. అలాగే ప్రశంసలు అందుకున్న వెబ్ సిరీస్ 'బిగ్ గ్రిల్స్ డోంట్ క్రై'లో తన అద్భుత నటనతో ప్రేక్షకుల మనసులు దోచుకున్న అనీత్ పడ్డా ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని యష్ రాజ్ ఫిల్మ్స్ సీఈఓ అక్షయ్ విద్యానీ నిర్మించారు. ఈ చిత్రం జూలై 18, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల వుతుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756